Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈనాడు నిర్మల్

మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

జయ కృష్ణా ముకుందా మురారి



శ్రీకృష్ణ జన్మాష్టమిని సోమవారం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేష ధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. నృత్యాలు, చెక్క భజనలు చేస్తూ ఉట్టి కొడుతూ వేడుకలు నిర్వహించుకున్నారు.

-వివరాలు లోపలి పేజీల్లో..



మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, అధికారులు

ఇక స్వచ్ఛ నిర్మల్!

- ఇళ్లల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి
- ఓడీఎఫ్ ప్రకటన జారీ
- 28 వరకు అభ్యంతరాల స్వీకరణ

నిర్మల్, న్యూస్‌టుడే

వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవు.. సమాజం ఆరోగ్యకరంగా ఉంటుంది.. రాష్ట్రంలోని పట్టణాల్లోని ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశం. వందశాతం లక్ష్యాలు పూర్తి చేయడానికి 'పుర' యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. పంద్రాగస్టు వరకు స్వచ్ఛ నిర్మల్‌గా ప్రకటించాలని పది రోజుల క్రితం పురపాలకశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన ప్రకారం ఇక్కడి 'పుర' అధికారులు అధికారులు ఓడీఎఫ్ (బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత) నిర్మల్ పట్టణంగా ప్రాథమిక ప్రకటన జారీ చేశారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో ఇంకేమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 వరకు స్వీకరించనున్నారు.

ఇదీ పరిస్థితి..

నిర్మల్ పట్టణంలో 36 వార్డులు, 33 మురికి ప్రాంతాలు ఉన్నాయి. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా 18,646 ఇళ్లు ఉన్నాయి. ఇందులో 3,353 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం లక్ష్యం నిర్ధేశించింది. వీటికి (మిగతా 7లో)

పెరుగుతున్న ప్రసవాలు..
సేవకు అపసోపాలు..



వైద్యుల కొరతతో ప్రభుత్వ దవాఖానాల్లో ఇక్కట్లు



భైంసాలో బాలింతలతో కిటకిటలాడుతున్న ప్రాంతీయాసుపత్రిలోని ఓ గది

భైంసా, న్యూస్‌టుడే

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణలో గర్భిణులకు అందిస్తున్న నగదు, కేసీఆర్ కిట్‌తో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రసవాలతో కిటకిటలాడుతున్నాయి. ఇదే సందర్భంలో వైద్యులు, సిబ్బంది కొరత, సౌకర్యాల లేమి నిరాశ పరుస్తున్నాయి. దీంతో నవమాసాలు నిండి ప్రసవాల కోసం ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న నిండు గర్భిణులకు ఆసుపత్రి కష్టాలు తప్పడం లేదు. మరో వైపు అంతంత మాత్రంగా ఉన్న వైద్యులు సిబ్బందిపై అదనపు పనిభారంతో సమన్వయం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.



భైంసా ప్రాంతీయాసుపత్రిలో నవజాత శిశుసంరక్షణ కేంద్రం

మాతాశిశు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు నెలల నుంచి చేపడుతున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు ఆశించిన ఫలితాలు ఇస్తున్నాయి.

నిర్మల్, భైంసా ఆసుపత్రులలో ప్రసవాల వివరాలు

ఆసుపత్రి	ప్రసవాలు		
	మే	జూన్	జులై
మా. శి. సంరక్షణకేంద్రం నిర్మల్	180	239	284
ప్రాంతీయాసుపత్రి భైంసా	38	160	194

ఇదివరకు నేను రాను సర్కారు దవాఖానకు అంటున్నవారు ఇప్పుడు ప్రసవాలకు సైతం ప్రభుత్వాసుపత్రికే రావడం గమనార్హం. గర్భందాల్చిన నాటి నుంచి అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదైన గర్భిణులకు వైద్య పరీక్షలతో పాటు, వారు ఆరోగ్యంగా ఉండి పండంటి బిడ్డను కనేందుకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. రూ. 12 వేల నుంచి రూ. 13వేల వరకు నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. పైగా ప్రభుత్వాసుపత్రిలో పురుడు పోసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా శిశుసంరక్షణ కోసం సీఎం (మిగతా 7లో)

- పోలీసు వర్గాల్లో కలకలం..
- అవినీతి ఆరోపణలే ప్రధాన కారణం!!
- హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు
- తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశాలు
- మంచిర్యాల ఏసీపీకి బాధ్యతలు

బెల్లంపల్లి ఏసీపీ సతీశ్‌పై వేటు..



సతీశ్

ఈనాడు-ఆదిలాబాద్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్లంపల్లి ఏసీపీ సతీశ్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సోమవారం డీజీపీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తక్షణం బెల్లంపల్లి నుంచి రిలీవ్ కావాలని ఆదేశిస్తూనే.. ఆ బాధ్యతలు వెంటనే చేపట్టాల్సిందిగా మంచిర్యాల సబ్‌డివిజన్ ఏసీపీ సీహెచ్. చెన్నయ్యకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు ఉన్నతధికారిపై చర్య ఆ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. ఇతర అవినీతి అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది. బెల్లంపల్లి సబ్‌డివిజన్ ఏసీపీగా ఈ ఏడాది జనవరిలో బాధ్యతలు చేపట్టిన ఆయన వచ్చీరాగానే తన ముద్ర కనిపించే విధంగా నిజాయతీపరుడిగా వ్యవహరించారు. దీంతో ఆయన అంటే హడలిపోయే పరిస్థితి.

ఆదినుంచి వివాదాస్పదమే..

ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సతీశ్ వ్యవహారశైలి మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉండేది. ఆయన పనిచేస్తున్న బెల్లంపల్లి సబ్‌డివిజన్ పరిధిలో డబ్బున్న వాళ్లనే లక్ష్యంగా చేసుకుని పనిచేశారనే ఆరోపణలు వచ్చాయి. వాళ్లపైన లేనిపోని కేసులు నమోదయ్యేలా చేసి.. వాటిని రాజీ కుదర్చడానికి భారీగా డబ్బులు లాగేవారనే బహిరంగ ప్రచారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నా.. ఈయన తీరు మాత్రం అందుకు విరుద్ధంగా ఉండేది. ఈ ఏసీపీ వేధింపులు భరించలేక కొంత మంది బాధితులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల పరంపరం సాగడంతో ఆయన వ్యవహార శైలిపై ఇంటిలిజెన్సీ (నిఘా) వర్గాలతో పాటు శాఖాపరంగా ఉన్నతాధికారులు రంగంలోకి దిగి విచారించారు. సివిల్ వివాదాలో తలదూర్చడమే కాకుండా నకిలీ పత్తి విత్తనాల విక్రయదారులకు కొమ్ము కాసి భారీగా (మిగతా 7లో)



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తెలంగాణ ఉద్యమంలో కవుల పాత్ర కీలకం

మంత్రి జోగు రామన్న ☛ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ తొలి, మలి ఉద్యమాల్లో కవుల పాత్ర కీలకమని, తెలంగాణ సంస్కృతి, పండగలు, ఆటలను అణగదొక్కుతున్న వైనాన్ని తన కలంతో జనాలను చైతన్యపర్చిన ఘనత కవులదేనని మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత చరిత్రలో తెలంగాణ యాసకు తూట్లు పొడిచారని గుర్తు చేశారు. స్వపరిపాలన కోసం తెలంగాణ కవులు, రచయితలు తమ కవితలు, రచనలు చేశారని, అందుకే రాష్ట్రంలోని కవులు, రచయితలకు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ కవిత గౌరవించి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. కళలకు జీవం పోస్తున్న వీరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలందిస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం కవి సమ్మేళనంలో కవులు నాటి, నేటి, భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రం గురించి చమత్కరించిన కవితలు ఆలపించి అందరిని ఆలోచింపజేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవినచారి, రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్ల శంకర్, జాగృతి జిల్లా కన్వీనర్ రంగినేని శ్రీనివాస్, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదారి నారాయణ, చిందం ఆశన్న, తెలంగాణ జాగృతి ప్రతినిధులు బద్దం కల్పనరెడ్డి, సుష్మ, గోలి శంకర్, గంట ప్రమోద్, శ్యాంరాథోడ్, చెన్న సాయికృష్ణ, అమూల్, కల్లెం ప్రవీణ్‌రెడ్డి, కుంభాజీ శ్రీకాంత్, ప్రముఖ కవులు, రచయితలు మురళీధర్‌బోరే, జి.ఆర్.కుర్మే, భగవాన్‌దాస్, కబీర్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన కవులు, కళాకారులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి రామన్న

నమూనా పోలీస్‌స్టేషన్లుగా ఆదిలాబాద్‌రూరల్, నేరడిగొండ

ఎంపిక చేసినట్లు ఎస్పీ వెల్లడి

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆదిలాబాద్‌రూరల్, నేరడిగొండ పోలీసుస్టేషన్లు మోడల్‌స్టేషన్లుగా ఎంపికయ్యాయి. ఈవిషయాన్ని ఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయాస్టేషన్ల పోలీసు అధికారులతో సోమవారం పోలీస్‌హెడ్‌క్వార్టర్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. మోడల్ పోలీసుస్టేషన్లు అన్నిరకాల ఆధునికహంగులతో ఉంటాయన్నారు. కంప్యూటర్లు, సీసీకెమెరాలు, ద్విచక్రవాహనాలు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈసమావేశంలో డీఎస్పీలు లక్ష్మీనారాయణ, సీతారాములు, సీఐలు శ్రీనివాస్, పురుషోత్తం, సురేష్, ఎస్సైలు పాల్గొన్నారు.



పోలీసుస్టేషన్‌ల గురించి వివరిస్తున్న ఎస్పీ శ్రీనివాస్

భాగవత్ సప్తాహాలో ఆడిపాడిన మంత్రి రామన్న



భక్తులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల 9న జిల్లా కేంద్రంలోని మధురా జిన్నింగులో ప్రారంభమైన భాగవత్ కథ సప్తాహ కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న ఆడిపాడారు. జోధ్‌పూర్ నుంచి వచ్చిన ఆధ్యాత్మిక గురువు కృపారాం సంగీతమయ రూపంలో ఆలపించిన గీతాలపై మంత్రి భక్తులతో కలిసి నృత్యాలు చేశారు. మేఘరాజ్ మాటోలియా, ముల్‌చంద్ మాటోలియా, ఓంప్రకాష్ మాటోలియా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సప్తాహతో ప్రజలను ఆధ్యాత్మిక బాట వైపు తీసుకువెళ్లడం మంచి కార్యక్రమమన్నారు. దినేష్ మాటోలియా, ఓంప్రకాష్ అగర్వాల్, గోపిచంద్ అగర్వాల్, ముకేష్ మాల్‌పాని, సీతారాం పిపల్వ తదితరుల పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల సాధనకు ఐక్య పోరాటం

భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: ఆదివాసీ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటం చేస్తామని భద్రాచలం ఎమ్మెల్యే, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(తెఆగిసం) రాష్ట్ర అధ్యక్షుడు సున్నం రాజయ్య అన్నారు. సోమవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం-వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని తెఆగిసం ఆధ్వర్యంలో ఆదివాసీ కళా ప్రదర్శన, స్థానిక కీర్తి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.

రహదారి ప్రమాదంలో బాలుడి మృతి

మామడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 44పై మామడ మండలం తాంద్ర సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రాథోడ్ విజేష్(17) అనే బాలుడు మృతి చెందినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. మేకల మందను తీసుకొని రోడ్డు దాటుతున్న సమయంలో వేంగంగా వస్తున్న ఎర్టిగా వాహనం ఢీకొని విజేష్ తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను ముందుగా నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ తరలించగా అదివారం అర్ధరాత్రి దాటాక మరణించినట్లు ఎస్సై వివరించారు. కారు నడుపుతున్న హైదరాబాద్‌కు చెందిన వడ్లమూడి రవికిరణ్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.



ప్రమాదంలో మరణించిన విజేష్

అదరహో.. సాహసం..

అబ్బురపరిచిన కృత్యాలు

నిర్మల్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని వాసవి ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సాహస కృత్యాలు సోమవారం ముగిశాయి. విద్యార్థులు చేసిన సాహక కృత్యాలు అబ్బురపరిచాయి. చిన్నతనంలోనే ధైర్యసాహసాలు పెంపొందించే ఇలాంటి కృత్యాలపై విద్యార్థులు ఆసక్తి చూపించి తమలో ఉన్న ప్రతిభను చూపెట్టారు. విద్యార్థులు చేసిన కృత్యాలను చూసిన వారంతా ఆశ్చర్యపడ్డారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నిర్మల్‌శాఖ ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ మాట్లాడుతూ సాహస ప్రదర్శనలతో విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతాయన్నారు. ఆపద సమయంలో ఆత్మవిశ్వాసంతో సాహసాలను ఎదుర్కొంటారని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల పర్యవేక్షకుడు పోతారెడ్డి, కార్యదర్శి జగదీశ్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాందాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సాహస కృత్యాల్లో పాల్గొన్న విద్యార్థినులు



నిర్వహకుడిని సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు

చికిత్స పొందుతూ యువకుడి మృతి

తిర్యాణి: రహదారి ప్రమాదంలో గాయాల పాలైన ఓ యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిర్యాణి మండలం రొంపల్లి మెస్త్రంగూడ గ్రామానికి చెందిన గందె శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయిశివ(25) కిరాణ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఐదు నెలలుగా తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిపించారు. తల్లి ఇంటి వద్దే ఉంటూ కిరాణ దుకాణం నడుపుతుంది. గత శుక్రవారం కిరాణ సామాను తీసుకరావడానికి సాయిశివ తన మిత్రుడితో కలిసి ద్విచక్ర వాహనంపై మంచిర్యాలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో గద్దెరేగడి(మంచిర్యాల జిల్లా)వద్ద బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వెళ్తున్న ద్విచక్రవాహనం, సాయిశివ వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టడంతో సాయిశివకు తలకు తీవ్రగాయాలయ్యాయి. వెనకల కూర్చొన్న మిత్రుడికి స్వల్ప గాయాలయ్యాయి. సాయిశివను చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదారబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందాడు. యువకుడి మృతి పట్ల తల్లిదండ్రులు, బంధువులు రోధించడం పలువురిని కంట తడి పెట్టించింది.



సాయిశివ (పాతచిత్రం)

విషజ్వరంతో..

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామంలో విషజ్వరంతో ఆదివారం రాత్రి యువకుడు చోలే దశరథ్(17) యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండ్రోజుల కిందట దశరథ్‌కు తీవ్ర జ్వరం రావడంతో ఆదిలాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమించిందని మహారాష్ట్ర వరద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. నిరుపేద కుటుంబం కావడంతో డబ్బులు లేక నిర్మల్ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఇంటికి పెద్దకొడుకు కావడంతోఇంటి పోషణకు తన తల్లి రంజనాబాయికి చేదోడువాదోడుగా ఉండేవాడని కామగిరి వాసులు కంటతడి పెట్టుకున్నారు. ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడి స్నేహితులు, అధ్యాపకులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



చోలే దశరథ్(17) పాతచిత్రం

పాఠశాలకు మౌలిక వసతులు కల్పిస్తున్న వీడీసీ

సోన్, న్యూస్‌టుడే: మండల ప్రాథమిక పాఠశాలను డీఈఓ ప్రణీత సందర్శించారు. సోఫినగర్‌లో కొనసాగుతున్న కస్తూర్బా పాఠశాలను సోన్‌లో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవన్నారు. గ్రామాభివృద్ధి సభ్యులు ముందుకు వచ్చి వాటిని నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని డీఈఓ అభినందించారు. ప్రాథమిక పాఠశాల తరగతుల నిర్వహణను ఉన్నత పాఠశాలకు మారుస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి కృష్ణప్రసాద్ రెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారి కరుణ, జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్, ఏఈ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



పాఠశాలను పరిశీలిస్తున్న డీఈఓ, వీడీసీ సభ్యులు

వాహన దొంగల అరెస్టు

- 8 నెలల్లో 24 ద్విచక్ర వాహనాలు చోరీ
- ఇద్దరి అరెస్టు, వాహనాలు స్వాధీనం

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 24 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. అది కూడా గడిచిన ఎనిమిది నెలల కాలంలోనే. నిజామాబాద్ జిల్లా కేంద్రంగానే 15 ద్విచక్ర వాహనాలు అపహరించుకెళ్లారు ఇద్దరు నిందితులు. నిజామాబాద్ ఒకటో ఠాణా పోలీసులు సోమవారం ఇద్దరు దొంగలను అరెస్టు చేయటంతో పాటు 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో నిజామాబాద్ ఏసీపీ ఆనంద్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని ధర్మాబాద్ కొండల్‌వాడికి చెందిన పున్నెబోయినోడ వికాస్, నిర్మల్ జిల్లా తానూర్‌కు చెందిన ఫహీం ఖాన్ అనే ఇద్దరు ఓ ముఠాగా ఏర్పడ్డారు. 2016 నుంచి ద్విచక్ర వాహనాలు చోరీ చేయటం ప్రారంభించారు. తొలుత నిజామాబాద్ ఒకటో ఠాణా పరిధిలో 2016 నవంబరు-డిసెంబరులో ఓ ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశారు. అనంతరం అదే పంథాలో వరుస చోరీలకు పాల్పడ్డారు. మొత్తం ఒకటో ఠాణా పరిధిలోనే 12 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. ఆ తర్వాత మూడో ఠాణా పరిధిలో రెండు, నాలుగో ఠాణా పరిధిలో ఒకటి, ఆర్మూర్ ఠాణా పరిధిలో మరో రెండు వాహనాలు చోరీ చేశారు. నిర్మల్ జిల్లా బాసర ఠాణా పరిధిలోను 9 వాహనాలు అపహరించారు. ఈ వాహనాలన్నింటిని ఓ చోట ఉంచి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. వీటిలో కొన్ని వాహనాలకు నంబరు ప్లేట్లు తీసేశారు. మరికొన్నింటికి మహారాష్ట్ర నంబరు ప్లేట్లుగా మార్చారు. ఇటీవల ఒకటో ఠాణా పరిధిలో ఓ ద్విచక్ర వాహనం చోరీ అవ్వగా సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డయ్యాయి. వాటి ఆధారంగా దర్యాప్తు సాగించిన పోలీసులకు మరిన్ని ఆధారాలు లభించటంతో లోతుగా దర్యాప్తు చేపట్టారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. విచారణలో భాగంగా తాము 24 వాహనాలు చోరీ చేసినట్లు ఏ-1 వికాస్ ఒప్పుకున్నాడు. చోరీకి పాల్పడిన వాహనాల విలువ రూ.9.60 లక్షల వరకు ఉంటుందని ఏసీపీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. ఈ కేసులో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పని చేశాయని తెలిపారు. దర్యాప్తులో ఎంతో కృషి చేసిన ఒకటో ఠాణా ఎస్‌హెచ్‌వో నాగం రవీందర్, ఎస్సై రాఘవేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సీసీఎస్ సిబ్బంది కూడా ఎంతో కృషి చేశారన్నారు. వీరందరికి కూడా ప్రత్యేక రివార్డు అందించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నగర సీఐ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ, చిత్రంలో పట్టుబడిన దొంగలు



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు



విజయ పతాకం.. మనమూ ఎగురవేద్దాం..!!

మామడ, న్యూస్‌టుడే:

మనమంతా క్రికెట్ చూస్తాం. మన దేశం విజయం సాధిస్తే జెండా ఎత్తి జై కొడతాం. సాహసమే ఊపిరిగా మనవాళ్లు ఎవరెస్ట్ ఎక్కుతారు. లక్ష్యం చేరుకోగానే త్రివర్ణపతాకంతో విజయకేతనాన్ని ఎగుర వేస్తారు. శాస్త్రవేత్తలు తమ మేధస్సుతో నింగిపైకి ఉపగ్రహాలను పంపిస్తారు. విజయవంతం కాగానే మనమంతా తిరంగా చేతపట్టుకొని సంబరాలు జరుపుకొంటాం. గెలుపెవ్వరిదైనా.. ప్రతిభ వ్యక్తిగతమైనా దేశం అంటే అందరికీ అభిమానం. విజయం ఎంత పెద్దదైనా సాధించిన వాళ్లు ఎక్కడి నుంచో రారు. మనలో ఒక్కరిగా ఉన్న వారే. సమాజంలోని వ్యక్తులతోనే దేశ ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఎవరికి వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే అభివృద్ధి చెందిన దేశంగా తయారవుతుంది. ఇందుకు అందరి భాగస్వామ్యం అవసరముంటుంది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..



✦ పనిని బాధ్యతగా భావిద్దాం

✦ మంచి సమాజాన్ని తీర్చిదిద్దుదాం

✦ దేశాభివృద్ధిలో పాలుపంచుకుందాం

రేపటి పౌరులను తీర్చిదిద్దుదాం..

నేటి బాలలే రేపటి పౌరులని మనం తరచూ అంటుంటాం. మెరుగైన సమాజం తయారీలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. తల్లిదండ్రులు, బోధకులు వారికి చక్కని సూచనలు సలహాలతో ముందుకు తీసికెళ్తే ప్రయోజకులవుతారు. ఏదో ఒక రంగంలో రాణిస్తే 'దేశ సేవలో మేము సైతం' అన్నట్లుగా ఉంటుంది. నిర్మల్ జిల్లాలోనే 704 ప్రభుత్వ పాఠశాలల్లో 67,288 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయిలో మెరిసిన శ్రీకాంత్

మరో 50 వేల మంది వరకు ప్రయివేటులో విద్యనభ్యసిస్తున్నారు. ఎవరి స్థాయిలో వారికి చక్కని బోధన అందాలి. ఆటల్లో ప్రతిభ ఉన్న వారిని గుర్తించాలి. ఎందులో నైపుణ్యం ఉంటే అటు వైపు వారి అడుగులు పడేలా ప్రోత్సహించాలి. ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 12 లక్షల మంది పోటీ పడితే ప్రభుత్వ పాఠశాలలో చదివి దేశవ్యాప్తంగా ఆరువేల లోపు ర్యాంకు సాధించిన లక్ష్మణచాంద మండలం పీచర గ్రామానికి చెందిన శ్రీకాంత్ తన విజయంలో కీలక పాత్ర ఉపాధ్యాయులదేనని గొప్పగా చెప్పారు. మంచి వైద్యున్నై దేశ సేవలో నావంతు ప్రయత్నం చేస్తానని శ్రీకాంత్ చెప్పారంటే రేపటి సమాజానికి పనికొచ్చే ఒక వ్యక్తి తయారయ్యింది పాఠశాల నుంచే కదా...

వ్యవసాయం దేశానికెంతో అవసరం

జాతీయోత్పత్తిలో వ్యవసాయం కీలకం. అందుకే రైతు లేనిదే రాజ్యం లేదంటారు. దేశ సేవలో రైతు పాత్ర ఎంత ముఖ్యమో చెప్పేందుకు



ఆధునిక సేద్యంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రవీణ్‌కుమార్

ఈ రెండు విషయాలే నిదర్శనం. ఆధునిక పద్ధతులతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఇందుకు చదువుకున్న యువత ముందుకొస్తే వ్యవసాయం వర్ధిల్లుతుంది. నిర్మల్ జిల్లాలో 1.92 లక్షల మంది రైతులున్నారు. వీరికి 3,84,843 ఎకరాల సాగు భూమి ఉంది. చదువుకున్న యువత, యువ ఉద్యోగులు ప్రస్తుతం వ్యవసాయం వైపు దృష్టి పెడుతున్నారు. సంప్రదాయ పంటలు కాకుండా వినూత్న పంటలు పండిస్తున్నారు. సారంగాపూర్ మండలం ఆలూరులో ఆధునిక పద్ధతులతో కొత్త పంటలు పండిస్తూ నిర్మల్‌కు చెందిన యువ వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ చేస్తున్న ప్రయత్నం ఆదర్శంగా ఉంది. ఆయన మిశ్రమ పంటలతో ఎక్కువ ఆధాయం వచ్చేలా పాడి. .పంటకు అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నారు. పాలీహౌజ్ ఏర్పాటు చేసి క్యాప్సికంలాంటి పంటలను పండిస్తున్నారు. జిల్లా పాలనాధికారి ఇలంబరిది సాగు చూసి బాగుందన్నారు. ఔత్సాయిక రైతులు ప్రవీణ్‌కుమార్ వ్యవసాయ క్షేత్రానికి వచ్చి చూస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామంటున్నారు. ఇలా వ్యవసాయంలో ముందుకెళ్తే వారంతా మనదేశ జెండాను గౌరవంగా పైకెత్తినట్లే మరి.

యువత చేతిలోనే భవిత...

"కొంత మంది యువకులు ముందు యుగం దూతలు పావన నవజీవన బృందావన నిర్మాతలు' ' అన్నారు శ్రీశ్రీ...నిజమే మన దేశానికి యువతనే బలం బలగంగా చెప్పుకొంటాం. నిర్మల్ జిల్లాలోనూ వారి సంఖ్య బాగానే ఉంది. ఇటీవల ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిలో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారే 7120 మంది ఉన్నారు. దేశ విదేశాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కుభీరు మండలానికి చెందిన సాహిత్య యాదవ్ విద్యుత్తు రంగంలో ప్రమాదాల నివారణపై పరిశోధన చేపట్టి శభాష్ అనిపించుకున్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో సాహిత్య పరిశోధన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వంద దేశాల శాస్త్రవేత్తలు హాజరైతే మన జిల్లా యువతి అందరికన్నా ముందు నిలిచి మన దేశగౌరవాన్ని మరింత పెంచింది. ఒలంపిక్స్‌లో రజత పతకంతో దేశ ప్రతిష్ఠతను ఎంతో పెంచిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు సైతం నిర్మల్ జిల్లాతో సంబంధం ఉంది. ఆమె తండ్రి విద్యుత్తు శాఖలో నిర్మల్లో కొద్ది రోజుల పాటు పనిచేశారు.



సాహిత్యయాదవ్

పనిని బాధ్యతగా భావించాలి



ఉద్యోగులను 'పబ్లిక్ సర్వెంట్'అంటుంటారు. దానికి సరైన తెలుగు అర్థం ప్రజా సేవకుడు అని. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 29,018 మంది రాష్ట ప్రభుత్వ(రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం) ఉద్యోగులున్నారు. వీరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 28,24,953 మంది ప్రజలకు వివిధ రకాల సేవలను వేతనం మాత్రమే తీసుకుంటూ అందించాలి. ప్రభుత్వ నుంచి జీతం పొందుతూ అది చాలదన్నట్లుగా అక్కడక్కడా కొందరు ఉద్యోగులు లంచాలు అడుగుతున్నారు. మూడేళ్లుగా సగటున రెండు నెలకొకరు చొప్పున అనిశాకు చిక్కారు. వీరు కాకుండా ప్రజల జేబులకు చిల్లులు పొడుస్తున్న వారెంతోమంది గుట్టుగా తమ దన దాహాన్ని తీర్చుకుంటున్నారు. ప్రజాసేవకుడు కేవలం వేతనంతోనే పారదర్శకంగా పనులు చేస్తే అవినీతి రహిత జిల్లాలుగా మారుతాయి. లంచం ఇచ్చి పనులు చేయించుకోవాల్సినసందర్భంలో 'ఈ దేశం ఎప్పుడు బాగుపడుతుందో' అనే మాటలు జనాల నుంచి రాకుండా ఉండేందుకు అంకిత భావంతో పని చేసే ప్రతి ఉద్యోగి దేశసేవలో తనవంతు పాత్ర పోషించినట్లే అవుతుంది.

ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి...

'గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు' అన్నారు మహాత్మాగాంధీ. అభివృద్ధి చెందిన దేశం తయారవ్వాలంటే అది పల్లెటూరు నుంచి ప్రారంభం కావాలి. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తలచుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. చాలా మంది ప్రజాప్రతినిధులు గెలుపు తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టట్లేదు. ఎక్కడ చూసినా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నిర్మల్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలున్నాయి. పారిశుద్ధ్యం విషయంలో ఆశించిన ప్రగతి లేదు. స్వచ్ఛభారత్ పిలుపు నందుకున్న వారు తక్కువే ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,23,240 నివాసాలుంటే కేవలం 45,555 ఇళ్లలోనే మరుగుదొడ్లు ఉన్నాయి. నిర్మించుకున్న వారికీ నిధులు రావడంలో జాప్యం జరుగుతోంది. ఎన్నో వ్యాధులకు కారణం అవుతున్న అపరిశుభ్ర వాతావరణాన్ని గ్రామాలు, పట్టణాల నుంచి పారద్రోలాలి. ఇంటింటికీ మరుగుదొడ్డి ఉండేలా ప్రతి ఒక్కరు ముందుకొస్తే ఆరోగ్యకరమైన ఊళ్లు తయారువుతాయి.



ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలిలా..



చెత్తను ఇలా చక్కగా కుండీలో వేసినా స్వచ్ఛ భారత్‌కు సహకరించిన వాళ్లమే అవుతాం

ఈ నిర్ణయాలు మేలు చేసే అంశాలు..:

'దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ మాటలను అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి దానికి ఈ దేశం ఎప్పుడు బాగుపడుతుందోనని నిందించే బదులు ఎవరికి వారు కొన్ని నిర్ణయాలు తీసుకుంటే మారిన దేశం మన కళ్లముందే కనిపిస్తుంది. మారాల్సిందల్ల దేశం కాదు మనమే అన్న ఆలోచన చేసి దానిని ఆచరిస్తే సరిపోతుంది.

★ లంచం ఇవ్వం తీసుకోం అని నిర్ణయించుకోవాలి

★ నా పని నేను సక్రమంగా చేస్తాను.. ఎవరో పర్యవేక్షిస్తారని కష్టంగా పనిచేయననుకోవాలి

★ నా వల్ల సమాజానికి లాభం చేయకున్నా..నష్టం కలిగించే పనిచేయనని భావించాలి

★ నిబంధనల మేరకు నడుచుకుంటాను..వాటిని అదిగమించి ఇతరులకు ఇబ్బంది కలిగించనన్న భావన పెంచుకోవాలి

★ ఆపదలో ఉన్న వారు కనిపిస్తే చూస్తూ వెళ్లిపోకుండా ఆగి చేతనైన సాయాన్ని చేయడం ఉత్తమం

బాసరను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్



జనుము, గుడ్డతో తయారుచేసిన సంచులను చూపుతున్న జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్

బాసర, న్యూస్‌టుడే: జిల్లాలోని చదువుల తల్లి క్షేత్రమైన బాసరను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్ అన్నారు. మండల కేంద్రమైన బాసర గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి శైలజ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోనే మొదటి సారిగా చదువుల తల్లి నిలయమైన బాసరను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దలన్న ఉద్దేశ్యంతో బాసర మండలంలోని పంచాయతీ సిబ్బంది, ఆలయ సిబ్బంది, వార్డు సభ్యులతో పాటు గ్రామస్థులతో సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. బాసరలో ఈనెల రెండవ వారం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ వాడటం నిషేధించటం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ బదులు జనుము, వస్త్రంతో తయారుచేసిన సంచులను పంపిణీ చేస్తామన్నారు. నెల రోజుల తర్వాత బాసరలోని మహిళా సంఘాల సభ్యులకు హైదరాబాద్‌లోని శిక్షణ కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు. వారితోనే గ్రామంలోనే సంచులను తయారు చేయించి బాసరలో విక్రయిస్తామన్నారు. అలాగే బాసర ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ వారి తీర్మానం ప్రకారం దేవాలయం ఆవరణలో గాని దుకాణంలో గాని ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తామన్నారు. దీనికి గ్రామస్థులు, పంచాయతీ వార్డు సభ్యులు సహకరించాలని కొరారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. నిబంధనాలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలుతీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి లాలుమియ్య, పంచాయతీ ఈఓ తిరుపతిరెడ్డి, వార్డుసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో భైంసా విద్యార్థి ప్రతిభ

భైంసా, న్యూస్‌టుడే: భైంసా పట్టణానికి చెందిన ఓ విద్యార్థి జిల్లాస్థాయి క్వికబాక్సింగ్‌లో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. ఇటీవల కల్లూరులో జిల్లాస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలు నిర్వహించగా పట్టణంలోని రాహుల్‌నగర్ చైతన్య పాఠశాలకు చెందిన తొమ్మిదోతరగతి విద్యార్థి టి.తరుణ్ పాల్గొని ప్రతిభచాటాడని పాఠశాల ప్రిన్సిపల్ ఏ వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని అకాంక్షించారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నిర్మల్

ఘనంగా వీహెచ్‌పీ ఆవిర్భావ వేడుకలు

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: నిర్మల్‌లో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాంనగర్‌లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేసి వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ 1964 ఆగస్టు 14న ముంబయిలో సందీపిని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ స్థాపించారన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆకోజి కిషన్, వీహెచ్‌పీ పట్టణాధ్యక్షుడు పతికె రాజేంధర్, భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ ఎడపెల్లి నరేంధర్, పట్టణాధ్యక్షుడు మహూరం కపిల్, సహ ప్రముఖ్ దర్శనాల రాకేశ్, ముప్పిడి రవి, సాయన్న యాదవ్, అలుగుల రవీంధర్, అనిల్, ఆనంద్, ఆదిత్య, శ్రీను, కార్తీక్, పంచముఖ హనుమాన్ ఆలయ అధ్యక్షుడు మంత్రి గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సారంగాపూర్, న్యూస్‌టుడే: మండలంలోని స్వర్ణ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని సోమవారం సారంగాపూర్ ఎస్సై ఎం.రవీందర్ పట్టుకున్నారు. తెలంగాణలోని ఆయా ప్రాంతాల నుంచి సేకరించిన పీడీఎస్ బియ్యం మహారాష్ట్రకు తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. గ్రామంలోని ఎస్‌కె.ముత్యర్ ఇంట్లో తనిఖీలు చేయగా 5 క్వింటాళ్ళ బియ్యం లభించాయన్నారు. బియ్యంతో పాటు నింధితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నిర్మల్, న్యూస్‌టుడే: జిల్లాలోని రాధాకృష్ణ, మురళీకృష్ణ ఆలయాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్ని కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఉట్టికొట్టే సన్నివేశాలు అలరించాయి. కళాకారులు ఆలపించిన భజన పాటలు అలరించాయి. స్థానిక భాగ్యనగర్‌లోని రాధాకృష్ణ, గాంధీచౌక్‌లోని మురళీకృష్ణ ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్‌లోని విజేత పాఠశాలలో సోమవారం శ్రీ కృష్ణాష్టమిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్ని కృష్ణుడి వేషధారణలో చిన్నారులు ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. అలాగే దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపిక వేషాధారణతో స్థానికులకును విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామడ: కృష్ణాష్టమి పండగను మామడలో ఘనంగా జరిపారు. పాఠశాలల్లో గోపికలు, చిన్నికృష్ణులు సందడి చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. నృత్యాలతో పిల్లలు అలరించారు. స్థానిక గ్రాండ్‌మెరెడియన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని సోన్, బొప్పారం, న్యూవెల్మల్, జాఫ్రాపూర్ గ్రామాల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. సోన్ మల్లన్న ఆలయంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొప్పారం హరి హర క్షేత్రంలో అధిక సంఖ్యలో భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి ఆద్వర్యంలో సాయంత్రం అన్నదాన సత్రాం నిర్వహించారు. జాఫ్రాపూర్‌లో ఉదయం గ్రామపంచాయితీ భవనం వద్ద ఉట్టి కోట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో సర్పంచులు సాయారెడ్డి, భూమరెడ్డి, తెరాస నాయకులు వినోద్, ప్రకాష్‌రెడ్డి, రాజేశ్వర్, గంగాధర్ మండల వీహిచ్‌పీ సభ్యులు, భజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చించోలి(బి), ఆలూర్, గోపాల్‌పేట్, ధని, జామ్, బోరిగాం, సారంగాపూర్, అడెల్లి, కౌట్ల(బి), స్వర్ణ, జౌళి, చించోలి(ఎం), వంజర్, బీరవెల్లి, ప్యారమూర్, తాంద్ర(జి), కంకట, వైకుంటాపూర్ తదితర గ్రామాల్లో కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి, వివేకనందా, కౌట్ల(బి)లోని నేతాజీ పబ్లిక్ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు-గోపికల వేషధారణలు వేశారు. వారు చేసిన నృత్యాలు స్థానికులను ఆకట్టుకున్నాయి.


జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో కొలువుదీరిన రాధాకృష్ణులు


రాధాకృష్ణ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు


దిలావర్‌పూర్‌లో ఉట్టికొడుతున్న చిన్నికృష్ణుడితో చిన్నారులు, ఉపాధ్యాయులు


మామడలో ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణుడు


సోన్‌లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న వీహెచ్‌పీ సభ్యులు


మామడలో కృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు


జాఫ్రాపూర్‌లో ...

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



మామడ మండల ప్రజలకు, గౌరవ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

G. శ్రీధర్, Asst. Engineer
P.R. Dept., మామడ

నిండు మనసుతో శుభాకాంక్షలు



శ్రీ మంగ్లారపు ప్రవీణ్‌కుమార్
Agriculture Officer
నిర్మల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ (TADA), సెల్: 9701438888

సౌమ్యులు, నిత్యకృషీవలుడు, వృత్తినే దైవంగా భావిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ, రైతులకు అందరికీ అందుబాటులో ఉంటూ, వారికి ఎల్లవేళల సరియైన సలహాలు సూచనలు చేస్తూ, వారిని చైతన్య పరుస్తూ, వారికి అమూల్యమైన సేవలు అందిస్తున్న మా మిత్రుడు 'శ్రీ మంగ్లారపు ప్రవీణ్‌కుమార్ గారు' తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభసందర్భంగా వారికివే మా శుభాకాంక్షలు. వారు మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుకుంటూ... శుభాకాంక్షలతో...

డా॥ కె.ఓంప్రకాష్ Veterinary Assistant Surgeon VD, Mamada	డా॥ జి.కె.శ్రీనివాస్ Veterinary Assistant Surgeon VD, Medipally
డా॥ ఓ.రాజశేఖర్ Veterinary Assistant Surgeon VD, Manjulapur	డా॥ బి.శ్రీకర్‌రాజు Veterinary Assistant Surgeon VD, Ponkal
డా॥ జి.నందకుమార్ Veterinary Assistant Surgeon VD, Dilwarpur	డా॥ ముక్తార్ అహ్మద్ Veterinary Assistant Surgeon VD, Sarangapur
డా॥ ఎస్.మహేష్ Veterinary Assistant Surgeon VD, Vengwapet	డా॥ హెచ్.విజయ్‌కుమార్ Veterinary Assistant Surgeon VD, Kadem
డా॥ ఎం.అజయ్‌కుమార్ Veterinary Assistant Surgeon VD, Laxmanchanda	


ఈనాడు/నిర్మల్/8008709962

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



నిర్మల్ జిల్లా ప్రజలకు, అధికారులకు, గౌ॥ ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..


శ్రీ ఇలంబర్థిగారు
జిల్లా కలెక్టర్, నిర్మల్



జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నిర్మల్ జిల్లా

కె. వెంకటేశ్వర్లు
P.D., DRDA

తృతీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నిర్మల్ జిల్లా మరియు పరిసర జిల్లాల వినియోగదారుల, ఆత్మీయుల సహకారంతో మా వ్యాపారం ప్రారంభించబడి వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకే అందిస్తూ నేటితో మూడవ వసంతం పూర్తి చేసుకొని నాల్గవ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా మాకు ఎల్లవేళలా సహకరించే మా కస్టమర్ దేవుళ్ళకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు ప్రతీ ఒక్కరికి పేరు పేరున మా హృదయపూర్వక కృతజ్ఞతలు...
మీ సహకారం ఎప్పుడు ఇలాగే కొనసాగాలని కోరుతూ...



Putty Ramesh 9440387500
Putty Dayakar 9666666375

Sri R.R. TRADERS
Whole Sale & Retail
Dry Fruits & Masalas
Shop No: 60, Opp: Rajasthan Electricals, Narayana Reddy Market, NIRMAL

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9908113576
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నిర్మల్

మొక్కలు నాటిన ఏఎస్సై

సారంగాపూర్, న్యూస్‌టుడే: హరితహారంలో భాగంగా మండలంలోని స్వర్ణ గ్రామంలో సోమవారం సారంగాపూర్ ఏఎస్సై రహీమ్ స్థానికులతో కలిసి పంచాయతీ కార్యాల ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన మొక్కల పరిరక్షణలో స్థానికులు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొత్తింటి మల్లేష్, జంగు, ముత్యం, రాజేశ్వర్, పోలీసు సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మామడ మండల రెడ్డి జాగృతి కార్యవర్గం ఏర్పాటు

మామడ, న్యూస్‌టుడే: మామడ మండల రెడ్డి జాగృతి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటైంది. రెడ్డి జాగృతి మండల గౌరవ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడిగా అశ్విన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రావుల లింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహేశ్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎం.గంగా రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్.రాజారెడ్డి, శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ఏలేటి లింగా రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నిర్మల్, న్యూస్‌టుడే: శ్రావణ సోమవారం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. హరిహరక్షేత్రంలోని శివాలయం, శ్రీనగరేశ్వర ఆలయం, ఓంకారేశ్వర ఆలయం, రాజరాజేశ్వర ఆలయం, శివకోటి ఆలయాల్లో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

నర్సాపూర్(జి),దిలావర్‌పూర్: మండలంలోని టెంబూర్ని శ్రీ చక్ర శివలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారంను పురస్కరించుకొని గుండంపల్లి నివాసి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల రమణారెడ్డి భక్తులకు అన్నదానం నిర్వహించారు..అలాగే స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

దిలావర్‌పూర్: కాల్వ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయానికి శ్రావణ సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు బాలాలయంలో కొలువైన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



టెంబూర్ని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నిర్మల్ గాంధీచౌక్ ఆలయంలో పాల్గొన్న భక్తులు



కాల్వ ఆలయంలో స్వామివారి హారతి తీసుకుంటున్న భక్తులు

మారుతి మార్ట్‌ను ప్రారంభించిన మంత్రి అల్లోల



మారుతి మార్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఐకేరెడ్డి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మారుతి మార్ట్‌ను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. వినియోగదారులకు అన్నిరకాల సరకులను ఒకేచోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ రాంకిషన్‌రెడ్డి, దేవరకోట ఆలయ కమిటీ ఛైర్మన్ ఆమెడ కిషన్, మారుతి అండ్ సన్స్ యజమాని ఆమెడ మారుతి, మారుతి మార్ట్ యజమాని ఆమెడ దేవేందర్, వ్యాపారవేత్తలు ఆమెడ శ్రీధర్, ఆమెడ శ్రీనివాస్, వ్యాపారస్తులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

సారంగాపూర్: విద్యార్థులను ప్రోత్సహించడంతో వారి దృష్టి అభ్యాసనంపైనే నిలకడగా ఉంటుందని ఎస్సై ఎం.రవీరందర్ అన్నారు. మండలంలోని ప్యారమూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఉప సర్పంచి ఎం.సాయన్న పాఠశాల విద్యార్థులకు విరాళంగా అందిచిన బూట్లు(పాదరక్ష)లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సంగెం సురేఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఛైర్మన్ డి.రాంరెడ్డి, నాయకులు స్వామి, లింగారెడ్డి, మోహన్‌రెడ్డి, రవికుమార్, ఆనందం, రాంరెడ్డి, అన్వేష్, ఎఫ్‌పి లక్ష్మరెడ్డి గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాదరక్షలు అందజేస్తున్న ఎస్సై రవీందర్

విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ


సారంగాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం గుర్తింపు కార్డులు, బెల్టులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సామాల వీరయ్య 174 మంది విద్యార్థులకు వీటిని తయారు చేయించి విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విద్యసాగర్, పాఠశాల ఛైర్మన్ మ్యాతరి భూమన్న, నాయకులు బొల్లోజి నర్సయ్య, ఉపాధ్యాయులు రవిరాజ్, సాయన్న, చంద్రశేఖర్, సురేఖ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


+ రేపు డాక్టర్ విజిట్ +
Dr.B. SURENDER REDDY
M.C.C.P;D.I.P. DIABETOLOGY
C.R.T.T (USA)
Consultant Diabetologist
(Sugar Specialist & Physician)
షుగర్ స్పెషలిస్ట్
బుధవారము ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 7-00 వరకు
న్యూలక్ష్మీ మెడికల్ స్టోర్స్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, నిర్మల్, సెల్: 9849441221
Sreeja Ads - 9849477808


+ నేడే డాక్టర్ విజిట్ +
Dr. KALPESH MD.DNB
Interventional Cardiologist
గుండె వైద్యనిపుణులు
మా వద్ద: ECG, 2D, Echo, C-Care సౌకర్యములు కలవు.
ప్రతి మంగళవారము రోజున 12 గం॥ నుండి 4 గం॥ల వరకు
ప్రదీప్ డయాగ్నస్టిక్స్
పాలిక్లినిక్ & డిజిటల్ ఎక్స్‌రే
తిరుమల టాకీస్ ప్రక్కన, నిర్మల్
Cell: 9849312511
Sreeja Ads - 9849477808



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
నిర్మల్ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, నాయకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో...
NEW GEETHA BHAVAN
UDIPI HOTEL
N.H.-ROAD, Opp: Govt. Jr. College, NIRMAL.
Pro: H.Sanjeev Shetty, H.Ganesh Shetty
Outside Catering with All Functions available here







స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
నిర్మల్ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, నాయకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో...
M/s. చిటికేశి విశ్వనాథ్ నర్సింలు
Bharath Petroleum Dealers
Boiwada, NIRMAL





స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సారంగాపూర్ మండల ప్రజలకు, రైతు సోదరులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, నాయకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
శుభాకాంక్షలతో...
M. శరత్ Asst. Engineer
P.R. Dept., సారంగాపూర్

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

పేపర్ ప్లేట్స్, టీకప్స్, గ్లాస్ మీ ఇంటివద్దనే తయారు చేస్తూ అదనంగా సంపాదించండి. మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్స్. పల్లవి పేపర్ ప్లేట్స్. 81795 38429.

COMPUTERS

HARDWARE

ఇప్పుడు కంప్యూటర్ స్వంతం చేసుకోవడం చాలాసులభం. అత్యంత తక్కువ & హైదరాబాద్ ధరలకే కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్ & కంప్యూటర్ ఆక్సిస్సొరీస్. (న్యూ & కంపెనీ రేఫర్బిషెడ్). 5999/- నుండే కంప్యూటర్లు 8999/-నుండే ల్యాప్‌టాప్లు. కంప్యూటర్ & ప్రింటర్ సర్వీస్ నందు 15 సం.ల అనుభవం. డాక్టర్ కంప్యూటర్స్, గంగారెడ్డి X రోడ్స్, మంచిర్యాల, 95055 56600.

COMPUTER EDUCATION

Limra Inforsys Computer Education 50% Off Tally GST, PGDCA, DTP, Multimedia, C,C++, Etc., Netaji Chowk, ADB. ✆: 9533850123.

HEALTH CARE

మెగా ఉచిత చర్మ వైద్య శిబిరం
On 15th August 2017
Dr. T.SRIDHAR
MBBS, DDVL
చర్మవ్యాధి నిపుణులు
విజేత నర్సింగ్ హోం
బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల
Cell: 88010 52931
98490 01714, 98660 50712
వచ్చిన వారికి రూ॥ 500/- విలువ గల హెల్త్ కూపన్ ఇవ్వబడును.
షరతులు వర్తిస్తాయి.

PERSONAL CLASSIFIEDS

Wish U Happy Independence day From: Royal Dhamaka, Pro: Nithin, Beside Tanisha Super Market, ADB. ✆: 9963101370.

Wish U Happy Independence day, Hyderabad Shutters and Goa Eng. works, Bhuktapur, ADB. ✆: 94402 85786, 99123 45161, 98497 88629.

Wish U Happy Independence day, From: Royal Menswear, Pro: MD Shabaz, Beside Tanisha Super Market, ADB. ✆: 8523817786.

Wish U Happy Independence day, Fashion Big B Back in Fashion, Opp: Hanuman Colour Lab, Cinema Road, ADB. ✆: 9182932384.

Wish You Happy Independence day, From : సీతాల్ ప్రథమ చికిత్సాలయం, Kavati Ramesh, ✆: 9440857008.

మా షాప్‌కు వస్తున్న కస్టమర్స్ దేవుళ్ళకు మరియు శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, శ్రీ రాజరాజేశ్వర హీరో హోండా బజాజ్ వర్క్ షాప్, ద్వారకనగర్, మీ చంద్రకాంత్, ✆: 9866584098.

మా షాప్‌కు వస్తున్న కస్టమర్స్‌కు మరియు శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మీ సునీల్ ఆప్టికల్స్, సినిమారోడ్, సునీల్. ✆: 9701910660.

తెలంగాణ స్టేట్ స్టడీ సర్కిల్ మా సిబ్బందికి మా స్టూడెంట్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మీ కుంటాల రమేష్ డైరెక్టర్ మా మిత్రులందరికి.

మా వాగ్దేవి డిగ్రీ కళాశాల 2012 బ్యాచ్ ఫ్రెండ్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. BSc, B.A., మీ సుదర్శన్, అశోక్, నగేష్, వెంకటేష్, నరేష్.

REAL ESTATE

HOUSE FOR SALE

మంచిర్యాలలో CCC రాయల్ టాకీస్ చౌరస్తా దగ్గర 200 గజముల స్థలంలో 30 లక్షలలో బిల్డింగ్ కట్టించి ఇవ్వబడును. కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నవి. సంప్ర॥ 91003 71184, 72878 53174.

JOBS

B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

Wanted Teacher's Maths, Science (Primary), Biological Science, PET (High School) E/M. Manchirial. Cell: 91549 36444.

"డైరెక్టుజాబ్" నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000 - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా/ లేకున్నా 9966310431/ 9010137634.

Hyd లోని ప్రముఖ లి॥ కం॥లకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, సూ॥వైజర్స్ కా॥. జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువులేకున్నా జాబ్. ESI, PF సౌకర్యం. సంప్ర: 7993026169.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300+ OT, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7036832127.

నిర్మల్ పరిసర ప్రాంతంలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు సంప్ర॥ జీతం: 10000/- ఆపైన సంపాదన. శ్రీ మారుతి ఏజెన్సీస్, నిర్మల్. ✆: 9949724347, 8309652950.

ఫీజులేదు: Hydలోని ప్రముఖ లిమిటెడ్ కంపనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ.13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ చదువు లేకున్న స్పాట్‌జాయినింగ్ ✆ 7997193070.

నూతన ఆర్యవైశ్య సత్రం, బాసర్ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ & రూంబాయ్ కావలెను. అర్హత: 10th - Degree, Cont: 9849059327.

మంచిర్యాల మరియు పరిసర ప్రాంతాలలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు కావలెను. జీతం నెలకు 10,000/- ఆపైన సంపాదన డబ్లు.డి. 73967 84705, 91601 23000.

మంచిర్యాలలోని ప్రముఖ కంటి ఆసుపత్రిలో పనిచేయుటకు (M/F) కాంపౌండర్స్ కావలెను. Male కాంపౌండర్స్‌కి ప్రాధాన్యత. సెల్: 99598 23411, 98668 53205.

MARKETING / SALES

హైదరాబాద్ మసాల కంపెనీ కొరకు FMCG లో అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఆదిలాబాద్ జిల్లా కొరకు కావలెను., సాలరీ+TA+DA+ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్ర॥ kitchenstarmasalas03@gmail.com ✆ 095056 45640/ 073306 47673

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details
Contact:
Adilabad:
99590 97634
99496 14363
80084 99968
80085 13430

"మా పాప పుట్టిన రోజు - మరపురాని పండుగరోజు"
మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
ఈనాడు
B/W ప్రకటన కేవలం రూ. 500 మాత్రమే
ఈనాడులో కలర్ ప్రకటన
రూ. 700 మాత్రమే
TIMINGS: 10AM to 6 PM
GST 5% Applicable
99590 97634, 99496 14363
80084 99968, 80085 13430
Size: 3x5
నమూనా ప్రకటన
జన్మదిన శుభాకాంక్షలు

మా ముద్దుల బాబుకు జన్మదిన శుభాకాంక్షలు
ఆశీస్సులతో... అమ్మ - నాన్న

అడెల్లి భక్తులకు శుద్ధజలం

- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి
- ఆలయం వద్ద తీరనున్న తాగునీటి సమస్య
- నేడు ప్రారంభించనున్న మంత్రి ఐకేరెడ్డి


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న శుద్ధజల సంపు

సారంగాపూర్, న్యూస్‌టుడే: తాగునీటి సమస్యతో సతమతమవుతున్న అడెల్లి మహా పోచమ్మ భక్తులకు పరిష్కారం లభించింది. భక్తుల తాగు నీటి అవసరాలకు శుద్ధ జలాన్ని అందించనున్నారు. మిషన్ భగీరథలో భాగంగా ఆలయ పరిసరాల్లో నీటి నిల్వనిధి (సంపు)ను ఏర్పాటు చేశారు. యుద్ధ ప్రాధిపతికన పనులు చేసి నీటి సరఫరాకు సిద్ధం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించి తాగునీటి సేవలను వినియోగంలోకి తేనున్నారు. ఇందుకు మిషన్ భగీరథ బృందం, ఆలయ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు.

దసరాకు ముందు వచ్చే శని, ఆదివారాల్లో జరిగే గంగనీళ్ల జాతరతో ప్రారంభమై జూన్ ముగింపు వరకు ప్రతి ఆదివారం ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పోచమ్మను దర్శించుకుని విందులను ఏర్పాటు చేసి బంధుమిత్రులతో కలిసి భక్తులు వన భోజనాలు చేయడం ఆనవాయితి. ఈ క్రమంలో భక్తులకు సరిపడా తాగునీరు సరిపడేవి కాదు. కొన్నేళ్లుగా ఆలయం వద్ద సాగునీటి సమస్య తీవ్రంగా మారింది. ఇటీవల ఆలయాన్ని సందర్శించిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. మిషన్ భగీరథంలో భాగంగా పోచమ్మ భక్తులకు శుద్ధజలం అందించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ వద్ద వెంటనే నిధులను మంజూరు చేయించారు. జూన్ 4న పాలనధికారి ఇలంబరిదితో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆగస్టు 15న ప్రారంభించేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో ఆలయం వద్ద రూ.16 లక్షల నిధులతో 2 లక్షల సామర్థ్యం గల నీటి నిల్వనిధి ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ఇంజినీరింగ్ అధికారి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పనులను యుద్ధ ప్రాధిపతికన చేపట్టారు. సారంగాపూర్ నుంచి ఆలయం వరకు 3.5 కిలో మీటర్ల పొడవుతో పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. పనులు ప్రారంభించిన 30 రోజుల్లో పూర్తి ముగించి ప్రారంభానికి సిద్ధం చేశారు. ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ రాజ్‌మహ్మద్ ఎప్పటి కప్పుడు పనులను పర్యావేక్షిస్తూ త్వరగా పూర్తి అయ్యేందుకు అధికారులతో సమీక్షించారు. మంగళవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పథకాన్ని ప్రారంభించడంతో శతాబ్దాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.


పైప్‌లైన్ పనులు చేస్తున్న కూలీలు

పంద్రాగస్టు వేడుకకు ముస్తాబు

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు

నిర్మల్, న్యూస్‌టుడే: కొత్త జిల్లాల ఏర్పాటైన తర్వాత జరిగే తొలి పంద్రాగస్టు వేడుకలను ఆర్భాటంగా నిర్వహించడానికి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం మైదానాన్ని ముస్తాబు చేశారు. వేదికతో పాటు పరేడ్ కోసం ప్రత్యేకంగా మైదానం సిద్ధం చేశారు. చుట్టూ రంగురంగుల జెండాలను ఏర్పాటుచేశారు. వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా జరిగే పంద్రాగస్టు సంబరాలు అంబరాన్నంటే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

సోమవారం ఈ ఏర్పాట్లను ఆర్డీవో ప్రసూనాంబ పరిశీలించారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొనే ఈ పంద్రాగస్టు వేడుకకు ప్రజలు రావాలని జిల్లా పాలనాధికారి ఇలంబరిది, సంయుక్త పాలనాధికారి సీహెచ్.శివలింగయ్యలు కోరారు.


జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రసూనాంబ


ముస్తాబైన వైద్యఆరోగ్యశాఖ శకటం

ఐడియల్ గురు అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు

పెంచికల్‌పాడ్ (కుంటాల), న్యూస్‌టుడే: జాతీయ ఐడియల్ గురు అవార్డుకు మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదరి ఎల్లన్న ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆయన పురస్కారం అందుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న పద్ధతుల్లో బోధించే ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయగా అవార్డు ఎల్లన్నకు వరించింది. వీరిలో మరింత స్ఫూర్తిని నింపేందుకు ఉత్తమ ఉపాధ్యాయులకు ఒకే వేదికపై అవార్డులు అందజేశారు. క్రిషి సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (కిడ్స్) ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ చేపట్టి ఐడియల్ గురుకు సిఫారసు చేశారు. ఎం.ఎల్లన్న సామాజిక మాధ్యమం ద్వారా పాఠశాల అభివృద్ధి, బోధన తీరు, గ్రామస్థుల ఐక్యత, చేయూతను తెలియజేస్తూ ప్రపంచంలోని 120పైగా దేశాలకు చేరవేశారు. స్పందించిన అవార్డు ప్రదాతలు ఆయనను ఎంపిక చేశారు. కార్యక్రమంలో అవార్డు సమితి అధ్యక్షుడు మురహరి పొనుగంటి, తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు కోదండరాం, సభ్యులు కెన్ని ప్రసాద్‌రావు, మంద ప్రదీప్, సెన్సార్ బోర్డు అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు మాదిరి ఎల్లన్న

బాసరలో స్వచ్ఛభారత్

ముధోల్, న్యూస్‌టుడే: బాసర ఆర్జీయూకేటి విద్యార్థులు బాసరలోని దేవాలయం ఆవరణతో పాటు ప్రయాణ ప్రాంగణం, రైల్వేస్టేషన్‌లో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆలయం ఆవరణలోని చెత్తచేదారంతో పాటు ప్రయాణ ప్రాంగణంలోని ముళ్లపొదలు, రైల్వేస్టేషన్ ఆవరణను శుభ్రం చేశారు. ఈసందర్భంగా డైరెక్టర్ సత్యానారాయణ మాట్లాడుతూ నెలలో రెండు సార్లు స్వచ్ఛభారత్ కార్యకమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్యాంబాబు, రామారావు, శ్రీశైలం, అనితతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్ ఆవరణను శుభ్రం చేస్తున్న ఆర్జీయూకేటి విద్యార్థులు

పెరుగుతున్న ప్రసవాలు.. సేవకు అపసోపాలు..



బైంసాలో ప్రాంభంకాని నూతన ప్రసవ విభాగం

(మొదటిపేజీ తరువాయి) కేసీఆర్ కిట్‌ను ఇస్తున్నాయి. ఫలితంగా గతంలో ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలు గతంతో పోలిస్తే నాలుగైదు రెట్లు పెరిగాయి. ఇది ఎంతో ఆహ్వానించదగిన పరిమాణం.

ప్రైవేటుకు అడ్డుకట్ట..

ఈ పథకాల అమలుకు ముందు ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లిన గర్భిణులను కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు కాసుల కోసం సాధారణ ప్రసవం చేయకుండా సమస్యగాఉందంటూ శస్త్రచికిత్సలు చేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా స్పందించాయి. పథకాల అమలు అనంతరం నెలలు నిండిన గర్భిణులు ప్రసవం కోసం ప్రభుత్వాసుపత్రుల వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల ప్రసవాల ఆదాయానికి గండిపడినట్లైంది.

జిల్లాలో నాలుగింతలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణులకు, ప్రసవానంతరం మాతాశిశువులకు అందిస్తున్న ప్రయోజనాలు ఈ సంవత్సరం జూన్ నెల నుంచి ప్రారంభమయ్యాయి. అంతకుముందు జిల్లాలోని నిర్మల్ మాతా శిశుసంరక్షణ కేంద్రం, భైంసా ప్రాంతీయాసుపత్రిలో నెలకు 30-40 మంది ప్రసవాల కోసం వచ్చే వారు. తదనంతరం నాలుగింతలకు పెరిగాయి. ఆ మేరకు ఆసుపత్రుల్లో మహిళా రోగ వైద్య నిపుణులు(గైనకాలజిస్టులు) శస్త్రచిక్సిలు చేసే వైద్యులు(సివిల్ సర్జన్లు), నర్సులు,



ముథోల్‌లో తెరుచుకోని సివిల్ ఆసుపత్రి శస్త్రచికిత్స విభాగం

మహిళా ఆరోగ్యకార్యకర్తలు పెరగలేదు. ప్రధానంగా 70శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తారు. వారికి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తుంది. వీరి కోసం 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ ఆసుపత్రుల్లో 36మంది వైద్యులకు 10మంది రెగ్యులర్, 12మంది ఒప్పంద వైద్యులు పనిచేస్తున్నారు. అలాగే 22ఆరోగ్య కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో వైద్య సేవలు అంతంత మాత్రమే కొన్ని పీహెచ్‌సీలైతే ప్రాథమిక వైద్య సేవలు అందించే పరిస్థితిలో కూడా లేవంటే ఆశ్చర్య పోవాల్సిందేమీ లేదు.

ప్రాంతీయ ఆసుపత్రులపై భారం

జిల్లాలోని పట్టణ ప్రజల వైద్య సేవల కోసం నిర్మల్, భైంసా పట్టణాల్లో రెండు ప్రాంతీయ, ముథోల్, ఖానాపూర్‌లో సివిల్ ఆసుపత్రులు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమకు వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో రెండు పెద్దాసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. ప్రసవాలకు ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లా కేంద్రంలో ప్రసవాల కోసం ప్రత్యేకంగా మాతాశిశుసంరక్షణ కేంద్రం ఉండగా అక్కడ ఈ సంవత్సరం జూన్‌కు ముందు నెలకు 40-50, అలాగే భైంసా పట్టణంలో 30-40ప్రసవాలు జరిగేవి. జూన్ నుంచి రూ.12 వేల నగదుతోపాటు కేసీఆర్ కిట్ అందజేయండంతో నిర్మల్‌లో నెలకు సరాసరి 250కి, భైంసాలో 200లకు పెరిగాయి. ఈ మేరకు ఇక్కడ వైద్యులు, సిబ్బంది, సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే ఆచరణలో ప్రభుత్వం వైద్యులు, సిబ్బంది నియామకం, సౌకర్యాల కల్పనలో జాప్యం జరుగుతోంది. నిర్మల్‌లో మాతాశిశు సంరక్షణ కేంద్రంలో ప్రస్తుతం అదనంగా ఐదు గైనకాలజిస్టు, 15మంది నర్సులు, 15మంది ఎఎన్‌వోలు, ఇతర సహాయకులు 10మంది అవసరం ఉంది.

భైంసాలో అన్నింటికీ ప్రాంతీయాసుపత్రే దిక్కు

జిల్లాలోని రెండు పెద్దాసుపత్రుల్లో భైంసా ప్రాంతీయాసుపత్రిది ద్వితీయ స్థానం. ముథోల్ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ అక్కడ వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా నియోజకవర్గ ప్రజలు వైద్యం కోసం భైంసా ప్రాంతీయాసుపత్రికే వస్తున్నారు. ఇక ప్రసవాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. జూన్‌కంటే ముందు నెలకు 30 ప్రసవాలు జరిగితే జూన్, జులైలో సరారి నెలకు 200లకు చేరింది. ఈ నెలల 12రోజులకే 77 పూర్తయ్యాయి. ఇందులో సగం వరకు సిజేరియన్(శస్త్రచికిత్సలు) చేయాల్సి వచ్చింది. అసలు వైద్య సేవలకు వైద్యుల కొరత మాత్రం భారీగా ఉంది. అధునాతన ప్రసవ విభాగం(లేబర్‌రూం) పనులు పూర్తయినా ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.

వైద్యుల పోస్టులు ఖాళీ

ఆసుపత్రిలో ఉండాల్సిన ప్రధాన వైద్యులు(ప్రత్యేక సివిల్ సర్జన్లు) 3, సివిల్ సర్జన్-ఆర్ఎంవో), సివిల్ సర్జన్, గ్రేడ్-2నర్సు, గ్రేడ్-1 ఫార్మసిస్టు, థియేటర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎనిమిది మంది సివిల్ సర్జన్లుకు నల్గురు రెగ్యులర్, మరో నల్గురు ఒప్పంద వైద్యులుగా పనిచేస్తున్నారు. ఆసుపత్రి పర్యవేక్షణాధికారి, ఆర్ఎంవో బాధ్యతలను ఇక్కడి వైదుయలు ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒకే ఒక సివిల్‌సర్జన్ నెలలో 100 కుని శస్త్రచికిత్సలు, 40-50 వరకు ప్రసవ, 40వరకు అపెండిసైటిస్, గర్భాశయ తొలగింపు ఇతరత్రా శస్త్రచిక్సితలు చేయాల్సి వస్తోంది.

ప్రత్యేక సిబ్బంది లేని ఎన్‌బీఎస్‌యూ

శిశుమరణాల రేటు తగ్గించేందుకు ఆసుపత్రిలో నవజాతశిశువైద్య విభాగాన్ని జాతీయ ఆరోగ్య మిషన్ ఏర్పాటు చేసింది. అయితే దాని నిర్వాహణకు శిక్షణ పొందిన ప్రత్యేక సిబ్బందిని ప్రభుత్వం నియమించడం లేదు. ఆసుపత్రిలో జన్మించిన శిశువులను అందులో పెడుతున్నా వారిని చూసుకునే వారు లేరు. శిశువు బంధువులు, తల్లులే అందులో ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీని కారణంగా శిశువుల సంరక్షణ ఏమో కాని వారికి అందులో ఉండే ఇతరులతో సూక్ష్మక్రిములతో (వైరస్, బాక్టీరియా) ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. ప్రాణాపాయ ముప్పు ఉంటుంది.

ఖానాపూర్, ముథోల్లో కరవే

జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలైన ఖానాపూర్, ముథోల్‌లలో సివిల్(50పడకల) ఆసుపత్రులు ఉన్నాయి. వాటిలో సైతం వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు లేక రోగులకు సేవలు అందక వెలవెల పోతున్నాయి. ఇక ప్రసవాలు నెలకు 10లోపు అది సాధారణ ప్రసవాలే అవుతున్నాయి. శస్త్రచికిత్స అవసరమైతే పట్టణాలకే పరుగెత్తాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లోని మహిళలు ప్రసవాల కోసం నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ప్రభుత్వానికి ప్రతిపాదిస్తాం

-డాక్టర్ సురేశ్, డీసీహెచ్, నిర్మల్

ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవాల సంఖ్య పెరుగడం ఎంతో ఆహ్వానించదగిన పరిణామం. దీనికి అనుగుణంగానే ఆసుపత్రుల్లో వైద్య సేవలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. జిల్లాలో మాతాశిశు సంరక్షణ కేంద్రం ఒకటే ఉంది. భైంసా ప్రాంతీయాసుపత్రిలో ఇది కలిపి ఉంది. అయితే ఆ మేరకు వైద్యులు, సిబ్బంది పోస్టులు ఉండడం, ఇటీవల ప్రసవాల సంఖ్య భారీగా పెరగడంతో ఎదురైతున్న సమస్యలు గుర్తించాం. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ కేసులు రావడంతో పట్టణ ఆసుపత్రులపై భారం పెరుగుతోంది. ప్రస్తుతం సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. అదే విధంగా భైంసాలో మాతాశిశుసంరక్షణ కేంద్రం ఏర్పాటు వైద్యఆరోగ్యశాఖ కమిషనర్‌కు ప్రతిపాదిస్తాం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మెరుగుపరుస్తాం

-జలపత్‌నాయక్, డీఎంఅండ్‌హెచ్‌వో, నిర్మల్

గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు సాధ్యమైనంత వరకు వైద్య సేవలు అందిస్తున్నాం. అందులో భాగంగానే ప్రసవాలకు అవకాశం కల్పిస్తాం. ప్రసవాలపై గర్భిణులు, కుటుంబ సభ్యులకు ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలి. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవం కోసం సమీప పీహెచ్‌సీకి వెళ్లాలి. అక్కడి వైద్యులు, సిబ్బంది ప్రభుత్వం వైద్యులు కాన్పులు చేస్తారు. అవసరమైతే అక్కడి సదుపాయాల మేరకు శస్త్రచికిత్స చేసి శిశువును బయటకు తీస్తారు. సమస్య జఠిలంగా ఉంటే అక్కడి నుంచి పట్టణాల్లోని ప్రభుత్వాసుపత్రులకు వెళ్లవచ్చు. ప్రభుత్వం వైద్యులు ఇతరత్రా సిబ్బంది నియామకాలు చేపడుతుంది. వాటితో జిల్లాలో ఖాళీలను భర్తీచేస్తాం.

ఇక స్వచ్ఛ నిర్మల్..!!

(మొదటిపేజీ తరువాయి) సంబంధించి నిధులు కూడా విడుదల చేసింది. మరుగుదొడ్లు ఉన్న వారు కూడా దరఖాస్తులు చేసుకోవడంతో లక్ష్యం పెరిగిపోయింది. దీంతో 'పుర' అధికారులు పునఃసర్వే చేయించడంతో 3,353 నుంచి 936 దరఖాస్తులు తిరస్కరించారు. 2,417 ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించాలి ఉండగా.. అందరి ఇళ్లల్లోనూ నిర్మించుకునేలా కృషి చేశారు. మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయడానికి డీఎంఏ నుంచి ప్రత్యేక అధికారి హేమలతను నిర్మల్‌కు నియమించారు. మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, కౌన్సిలర్ల సహకారంతో ఆమెతో పాటు కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, డీఈ సంతోష్, ఏఈలు వీటి నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

తక్షణ నిర్మాణాలతో లక్ష్యం సాధ్యం

ఒక వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. ఇందులో కేంద్రం 8 వేలు చెల్లిస్తుండగా.. రాష్ట్ర వాటా రూ. 4 వేలు ఉంది. అయితే రూ. 12 వేలతో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తి కాదనే అపోహ లబ్దిదారుల్లో ఉంది. అయితే ఈ అపోహ పోగొట్టేందుకు మున్సిపల్ పాలకులు, అధికారులు చర్యలు చేపట్టారు. పుర యంత్రాగం మరుగుదొడ్లు లేని ఇళ్లలో తక్షణమే నిర్మించేలా చర్యలు తీసుకున్నారు. ఇంటి యజమానితో మాట్లాడి వీటి నిర్మాణాలు మొదలు పెట్టించారు. కొంతమంది గుత్తేదార్లను కూడా వారి వెంట తీసుకెళ్లి మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించి వాటిని పూర్తి చేయించారు. మరుగుదొడ్ల నిర్మాణాల కోసం ప్రత్యేకంగా సిమెంటుతో తయారుచేసిన తలుపులు, కిటికీలు తెప్పించారు. అసక్తి ఉన్న లబ్దిదారులు వీటిని అప్పజెప్తూ నిర్మాణాలు వేగవంతం చేశారు.

28 వరకు అభ్యంతరాల స్వీకరణ

బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ నినాదంతో ముందుకెళ్తున్నాయి. ఇకపై ఇంటిలో మరుగుదొడ్డి ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయడానికి చర్యలు చేపట్టనున్నారు. నిర్మల్‌లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయినా కొన్ని ప్రాంతాల్లో అడుగుభాగం నిర్మించినా.. పైభాగంలో బాత్‌రూంలు కట్టాల్సి ఉంది. వీటి నిర్మాణాల్లో ఎలాంటి అభ్యంతరాలు



నిర్మల్ పట్టణం గాజుల్‌పేట్‌లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తున్న ప్రత్యేక అధికారి హేమలత

ఉన్నా..ఈనెల 28 వరకు స్వీకరించనున్నారు. అ రోజు వరకు అర్ధంతరంగా ఉన్న వాటిని పూర్తి చేయడం, ఇంకెడైనా నిర్మించకపోతే వాటిని ప్రారంభించి పూర్తి చేయించడం, నిర్మించిన మరుగుదొడ్లను ఉపయోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడం, బిల్లుల చెల్లింపులు, ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉన్నా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు.

వందశాతం లక్ష్యాలు పూర్తి..

- అప్పాల గణేశ్ చక్రవర్తి, మున్సిపల్ ఛైర్మన్, నిర్మల్

బహిరంగ మల, మూత్ర విసర్జన (ఓడీఎఫ్) పట్టణంగా నిర్మల్‌ను తీర్చిదిద్దుతున్నాం. వందశాతం లక్ష్యాలను చేరుకున్నాం. ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించాం. కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లల్లో లబ్దిదారులు కట్టుకోవడానికి ముందుకురాకపోయినా స్వచ్ఛ నిర్మల్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా గుత్తేదార్లతో వాటిని నిర్మించాం. అధికారులు ఓడీఎఫ్ పట్టణంగా ప్రాథమిక ప్రకటన జారీ చేశాం. మరుగుదొడ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 వరకు అధికారులకు తెలపాలి. బహిరంగ మల,మూత్ర విసర్జన రహిత పట్టణంగా నిర్మల్‌ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించారు.

బెల్లంపల్లి ఏసీపీ సతీశ్‌పై వేటు..

(మొదటిపేజీ తరువాయి) డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపైన సమగ్రంగా విచారణ జరిపారు. ఆయన పనిచేస్తున్న ప్రాంతంలో కొంత మంది ప్రైవేటు ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారిద్వారా కార్యకలాపాలు సాగించే వారిన పోలీసు వర్గాల సమాచారం. కనీసం మాతృశాఖైన పోలీసు శాఖలో పనిచేసేవాళ్లను సైతం ఖాతరు చేయకపోవడం.. వాళ్లపైన విశ్వాసంలేకుండా చేసుకోవడంతో దిగువస్థాయిలోనూ ఆయన తీరుపై అసంతృప్తిగానే ఉండేవాళ్లు. వివాదాస్పదుడిగా పేరున్న ఏసీపీ సతీశ్ ఓ మహిళ పట్ల కూడా అసభ్యకరంగా వ్యవహరించారని.. ఈయన వ్యవహారశైలిపైన ఆమె ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. అభివృద్ధి పనుల్లోనూ భారీగా డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలున్నాయి. బొగ్గు, ఇసుక రవాణ వాహనదారుల నుంచి నెలనెలా భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలపైన కూడా విచారణ జరిగింది.

డీజీపీ ఆదేశాలతో ఉక్కిరిబిక్కిరి..

బెల్లంపల్లి ఏసీపీ సతీశ్ వ్యవహారశైలిపైన సమగ్రంగా విచారించిన ఉన్నతాధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్ అటాచ్‌మెంట్ చేస్తూ సోమవారం నాడు డీజీపీ రామగుండం పోలీసు కమిషనర్ విక్రం జీత్ దుగ్గల్‌కు ఉత్తర్వులు పంపారు. ఆయన బాధ్యతలను మంచిర్యాల ఏసీపీ చెన్నయ్యకు అప్పగించారు. ఈ ఉత్తర్వులను సత్వరమే అమలు చేయాలని డీజీపీ ఆదేశించారు. ఇప్పటి వరకు కేవలం ఎస్.ఐ ఆ కింది స్థాయి అధికారులపైనే చర్యలు ఉండగా.. తాజాగా ఏసీపీ స్థాయి అధికారిపైన వేటు పడటం ఆశాఖలో సంచలనం కలిగించింది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మరి కొందరు ఏసీపీ, సీఐ, ఎస్.ఐల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

పల్లెల్లో తాగునీటి సౌకర్యానికి కృషి

కుభీరు, న్యూస్‌టుడే: పల్లెల్లో మౌలికవసతుల కల్పనతో పాటు, తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెరాస జిల్లా కార్యదర్శి తూము రాజేశ్వర్, మండల కన్వీనర్ ఎన్నిల అనిల్ అన్నారు. సోమవారం సౌనారి గ్రామంలోని పాపహరేశ్వరుని ఆలయంలో ఏసీడీపీ నిధులు రూ.80వేలు ఖర్చుచేసి నూతనంగా తవ్వించిన బోరుబావికి అమర్చిన మోటారును పారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు శంకర్‌చౌహాన్, డీసీఎమ్మెస్ సంచాలకుడు దొంతుల రాములు, మల్లారెడ్డి, ముత్యంరెడ్డి, ఉపసర్పంచి దత్తు పాల్గొన్నారు.



బోరుబావిని ప్రారంభిస్తున్న తెరాస నాయకులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సాగుతో అనుబంధం.. పాడితో ప్రగతి పథం

● ఆత్మవిశ్వాసంతో అన్నదమ్ముల విజయం
● వ్యవసాయం, పశుపోషణలో రాణిస్తున్న 'అర్వ' సోదరులు

లోకేశ్వరం, న్యూస్‌టుడే

ఏటికేడు పెరిగిపోతున్న ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ వ్యవసాయంపైనే ఆధారపడడం నేటి రోజుల్లో కాస్త కష్టమే.. అలాగని కుటుంబానికి ఏకైక ఆధారమైన వ్యవసాయాన్ని వదులుకోలేరు. అందుకే ఇటు వ్యవసాయం చేస్తూ దాని అనుబంధంగా పాడి పరిశ్రమను ఎంచుకుంటున్నారు. ఇదే ఆలోచనను కొంత భిన్నంగా.. ఆత్మవిశ్వాసంతో ఆరంభించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు లోకేశ్వరం మండలంలోని పోట్‌పెల్లి(బి) గ్రామానికి చెందిన అర్వ ముత్తన్న సోదరులు. వారి విజయం బాటపై స్ఫూర్తి కథనం.



కేంద్రంలో ఉన్న గేదె దూడలు





పోట్‌పెల్లి(బి)లో అర్వ ముత్తన్న సోదరుల గేదె దూడల అభివృద్ధి కేంద్రం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పోట్‌పెల్లి(బి) గ్రామానికి చెందిన అర్వ భూమవ్వ-పోతలింగన్నల సంతానం అర్వ పెద్దముత్తన్న, అర్వ చిన్న ముత్తన్నలు. వీరిది రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం. తల్లిదండ్రులు ఉన్న రెండెకరాల భూమిని సాగు చేసుకుంటూ పెద్దముత్తన్నను కొంతవరకు చదివించారు. చిన్న ముత్తన్న చిన్నతనం నుంచి తల్లిదండ్రులకు వ్యవసాయంలో తోడుగా ఉండేవాడు. ఇద్దరికి పెళ్లిళ్లు అయ్యాక కుటుంబం భారం పెరిగింది. ఉమ్మడి కుటుంబంగా ఉన్న ఈ అన్నదమ్ములు వ్యవసాయం మినహా మరేదైనా చేద్దామంటే పెట్టుబడికి పేదరికం అడ్డొచ్చింది. అయినా వీరు ఆత్మవిశ్వాసాన్ని వీడలేదు. పెద్దముత్తన్న చదువు పూర్తి కాగానే లోకేశ్వరంలోని ప్యాక్స్ సంఘంలో కొన్ని రోజులు పనిచేశారు. అక్కడ సంఘం మహిళలకు రుణాలిస్తూ గేదెల పెంపకం చేపడుతున్న వారి కార్యకలాపాలు ముత్తన్నలో ఆలోచనను రేకెత్తించాయి. తనకు ఇంటి వద్ద ఎలాగూ స్థలం ఉంది. తను గేదెల పెంపకం చేపడితే ఉన్న వ్యవసాయంలో పశుగ్రాసం పెంచుకోవచ్చు. గేదెల ద్వారా వచ్చిన పేడను తిరిగి సాగుకు వినియోగించుకోవచ్చు అని ఆలోచించి ఆత్మవిశ్వాసంతో ఆరేళ్ల కిందట ఈ రంగంలోకి అడుగేశారు.

నాలుగేళ్లలోనే లాభాల బాట

ఆలోచన వచ్చిందే తడవు అర్వ పెద్ద ముత్తన్న 2011లో పాడిరంగాన్ని ఆరంభించారు. ముందుగా తనకున్న గేదెలకు తోడు మరికొన్ని స్థానిక రకం గేదెలను కొనుగోలు చేశాడు. తమ్ముడు గేదెలను మేతకు తీసుకు వెళుతుంటే ముత్తన్న తల్లితో కలిసి వ్యవసాయం చూసుకునేవాడు. ఏడాది కాలంలో వచ్చిన అనుభవంతో స్థానిక గేదెలను విక్రయించి ఐకేపీ నుంచి రుణం తీసుకుని గుజరాత్ నుంచి గేదెలను తీసుకువచ్చాడు. పది గేదెలు, వాటికి షెడ్డు, బోరు, మోటారు కోసం దాదాపు రూ.7.50 లక్షలు ఖర్చు చేశారు. వాటితో వచ్చిన పాలను విక్రయిస్తూ మంచి లాభాలు ఆర్జించారు. ఇలా నాలుగేళ్లు వ్యవసాయం చేస్తూ గేదెలను పోషిస్తూ కష్ట పడితే తాను తీసుకున్న రుణం ముట్టజెప్పడంతో పాటు మరో రెండెకరాలు భూమిని కొనుగోలు చేశారు. పాడి గేదెల కన్నా మేలైన దూడలను తీసుకొని పెంచి చూడి గేదెలుగా మార్చి విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చని ఆలోచించిన ముత్తన్న తన గేదెల ద్వారా వచ్చిన పది దూడలను ఉంచుకుని పాడి గేదెలను విక్రయించారు. వాటి విక్రయంతో వచ్చిన డబ్బుతో మరో పది దూడలను కొనుగోలు చేశారు. ఇలా ఒక్కొక్కటిగా కొనుగోళ్లు చేస్తూ ఇప్పుడు రెండేళ్లలో ఆయన దాదాపు 40 దూడలను పెంచారు. వీటిలో కొన్ని చూడి దశకు రాగా మరికొన్ని చిన్నగా ఉన్నాయి. ఏడాది కాలంలో అన్ని దూడలు చూడి దశ దాటిపోతాయని ఆ సమయానికి తను పెట్టుబడి పెట్టిన డబ్బు అరింతలయ్యే అవకాశాలుంటాయని ముత్తన్న చెబుతున్నారు.

ఆలోచింపజేసే నేల సూత్రాలు..

పశువుల పెంపకం అనగానే మామూలుగా పాక వేసి ఉంచడంతో ఎలాగోలా పెంచితే సరిపోతుందనుకుంటారు. ఈ సోదరులు గేదెలన్నింటికీ సరిపోయేలా షెడ్డు వేసిన తీరు.. నలువైపుల నుంచి గాలి, వెలుతురు అందేలా ఏర్పాటుచేశారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వ్యాధులు సోకకుండా నిత్యం చర్యలు తీసుకుంటున్నారు. మేలైన ప్రణాళికతో పాడి గేదెల పెంపకంపై అవగాహన కలిగిన సూత్రాలను రాయించారు. కేంద్రాన్ని సందర్శించిన వారిని గేదెలతో పాటు సూత్రాలు ఆలోచింపజేసేలా ఉన్నాయి.

మేలైన జాతుల నుంచి ఎంపిక

అర్వముత్తన్న గతంలో గుజరాత్ నుంచి ఒక్కో గేదెను రూ.80 వేలు వెచ్చించి కొనుగోలు చేశారు. వాటిని విక్రయించి ప్రస్తుతం గేదె దూడల పెంపకం దృష్టి సారించిన ఆయన మేలైన జాతులను ఉత్పత్తి చేసే దూడలను మాత్రమే సేకరిస్తుంటారు. ఇందుకోసం నిజామాబాద్ జిల్లా నవీపేట, ఈతాపూర్ సంతల్లోనూ, స్థానికంగా పాడి గేదెల పెంపకం దార్ల నుంచి వాటిని సేకరిస్తుంటారు. ఏడాది వయసు దాటిన వాటిని దాదాపు రూ.10 వేల వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నట్లు ముత్తన్న తెలిపారు. వీటిని ఏడాది పాటు పెంచి చూడి సమయంలో రూ.30వేల నుంచి 40 వేల దాకా విక్రయిస్తున్నారు. ఏడాది కాలంలో వాటికి అయ్యే ఖర్చులు పోను మంచి ఆదాయం వస్తుందని చెబుతున్నారు.

కలిసి ఉండటమే కలిసొచ్చింది

ఇద్దరు అన్నదమ్ములు ఒకరి మాటకు ఒకరు విలువిస్తూ కలిసి ఉండడంతోనే ఇపుడు ఈ కుటుంబం గ్రామంలో పది మందిలో నిలబడే స్థాయికి రాగలిగింది. వారు పాడి రంగాన్ని ఎంచుకున్న తర్వాతే వారి జీవితాలు ఎంతో మెరుగయ్యాయి. ఇంటి ముందర ఉన్న 40 వరకు గేదె దూడలు, ఐదెకరాల వ్యవసాయ భూమి సంపాదించుకోగలిగారు. గేదెల పెంపకంతో వ్యవసాయ సాగుకు అవసరమైనంత ఎరువు లభిస్తుండటంతో మంచి దిగుబడులు సాధించగలుగుతున్నారు. పాలతో నిత్యం ఆదాయం ఉండటంతో ఏనాడు సాగు ఖర్చులకు లోటు లేకపోవడంతో మంచి పంటలు పండించగలుగుతున్నారు. పది మందికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ అన్నదమ్ముల్లు సాగులో తల్లి, భార్యలు అందిస్తున్న సహకారంతోనే రాణించగలిగామని పేర్కొంటున్నారు.

నమ్మకంతో అడుగేస్తే విజయమే..

- అర్వ ముత్తన్న సోదరులు

సాధించగలమనే నమ్మకంతో అడుగేస్తే ఎంత కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొనవచ్చు. అదే జీవితంలో విజయాలను అందిస్తుంది. చదువులోనైనా, వ్యవసాయంలోనైనా, వ్యాపారంలోనైనా ముందుగా మేం చేయగలం అనే ఆత్మవిశ్వాసంతో అడుగేయాలి. అప్పుడు ఆ రంగంలో కాస్త కష్టాలు ఎదురైనా అధిగమించగలుగుతారు.



Downloaded from https://epaper.eenadu.net | PaperBoy App



ధన్యభూమి.. సేవా స్మరామి!

● జాతీయ సమైక్యత.. అభివృద్ధినాదం
● నిలువెల్లా నిండిన భారతీయత

ఏసీసీ, తాండూరు, న్యూస్‌టుడే

ఆగస్టు 15.. మన స్వాతంత్ర్య దినోత్సవం.. మన త్రివర్ణ పతాకాన్ని చూస్తే అంతులేని ఉత్సాహం.. తిరుగులేని ధైర్యం కలుగుతుంది. స్వాతంత్ర్య దినోత్సవమనగానే చిన్న పిల్లల నుంచి పండు ముదుసలి వరకు అందరూ ఉదయాన్నే లేచి ప్రత్యేకంగా తయారై జెండా వందనాలకు వెళ్లడం ప్రతి ఊర్లో కనిపిస్తుంది.. పండగలెన్ని వచ్చినా ఈ వేడుకకున్న ప్రత్యేకతే వేరు. దీనికంతటికీ కారణం ఒకటే.. 'నా దేశం' అనే భావన. దీంతోనే ఎంతో మంది దేశానికి ఏమైనా చేయాలనే సంకల్పంతో సేవామార్గం వైపు అడుగులు వేస్తున్నారు. ఇది పల్లెల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి బాటలు వేస్తోంది.. స్వాతంత్ర్య ఫలాలను అందరికీ అందించే మార్గంగా జాతీయతను కాపాడుతోంది. ఈమార్గంలోనే నడుస్తూ తోటి భారతీయులకు సేవలందిస్తున్న వారు, సైన్యంలో చేరి దేశసేవ చేస్తున్న వారు మన జిల్లాలోనూ ఎంతో మంది ఉన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీరి గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..





ప్రవాసంలో ఉన్నా మనసంతా ఇక్కడే

ఏ దేశమేగినా ఎందుకాలిడినా.. అంటూ ఎంత ఉన్నత స్థాయిలో స్థిరపడినా.. ఎక్కడ ఉన్నా నాదేశం, నా గ్రామం అంటూ ప్రవాస భారతీయులు వివిధ రంగాల్లో సేవలందిస్తున్నారు.. విద్య, వైద్యం.. ఇలా పేదలకు సేవ చేస్తూ తమవంతుగా పాటు పడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇలాంటి వారు ఎందరో ఉన్నారు. కన్నెపల్లి మండలం జన్కాపూర్‌కు చెందిన మాదవరపు సంతోష్‌రావు ఈ కోవకే చెందుతారు. స్విడ్జర్లాండ్‌లో స్థిరపడిన ఆయనకు సొంతూరిపై ఎనలేని ప్రేమ. ఊర్లో అందరూ బాగుండాలని, అందరికీ విద్య అందాలనే సదుద్దేశం ఆ ఊరికి ఎంతో మేలు చేస్తోంది. గొప్ప ఆలయాన్ని నిర్మించారు. పేద విద్యార్థుల కోసం క్రీడా మైదానం ఏర్పాటు చేయించారు. ఇందుకోసం ఆయనే స్థలాన్ని కొనుగోలు చేసి ప్రహరీ నిర్మించి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ప్రైవేటు చదువులకు వెళ్లలేని పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ చదువులు అందాలని ఆయన చెబుతారు. కాగజ్‌నగర్‌కు చెందిన అవధూత గణేష్, చెన్నూరుకు చెందిన పులి చంద్రమోహన్.. ఇలా ఎంతో మంది విదేశాల్లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలకు సేవలందిస్తున్నారు.



జన్కాపూర్ గ్రామంలో నిర్మించిన క్రీడా మైదాన, ప్రహరీ

జననీ జన్మభూమిశ్చ.. దేశ రక్షణలో మన వీరులు





దేశానికి తమవంతు సహకారం ఉండాల్సిందేనంటూ జిల్లా యువకులు దేశ రక్షణలో పాలుపంచుకుంటున్నారు. కుటుంబసభ్యుల ప్రోత్సాహం, దేశంపై ఉన్న మమకారంతో ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 3 వేల మందికిపైగా యువకులు సరిహద్దుల్లో పహారా కాస్తున్నారు. వీరిలో ముందు వరుసలో ఉంటారు జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామానికి చెందిన జయసింహ. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర యుద్ధక్షేత్రం సియాచిన్‌లో ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వర్తించారు. కళ్ల ముందే జరిగిన శత్రుదేశ దాడిలో తోటి స్నేహితులు వీరమరణం పొందినా వీరోచితంగా పోరాడారు. ఇంటర్ పూర్తయ్యాక స్నేహితుల ప్రోత్సాహంతో సైనిక ఉద్యోగంలో చేరారు. దాదాపు 20 ఏళ్ల నుంచి దేశసేవలో ఉంటున్నారు. పుట్టింది మారుమూల గ్రామమైనా దేశాభిమానం మాత్రం చాలా ఎక్కువ. సరిహద్దు ప్రాంతంలో సైనికుడిగా అనేక ఏళ్లు తన సేవలందించారు. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్నారు. దేశానికి సేవ చేయడం బాధ్యతగా భావిస్తానంటున్నారు జయసింహ..

70 ఏళ్లుగా క్రమం తప్పని జెండావిష్కరణ



స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు క్రమం తప్పకుండా స్వాతంత్ర్య వేడుకల్లో పాలుపంచుకుంటూ తన దేశభక్తిని చాటుతున్నారు మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు కేవీ రమణయ్య. 70 ఏళ్లుగా ఏటా జాతీయజెండా ఆవిష్కరిస్తున్నానని గర్వంగా చెబుతున్నారు. వరంగల్ జిల్లాలో పదో తరగతి చదువుతుండగానే బ్రిటీష్‌వారిపై తిరగబడ్డారు. నూనుగు మీసాల నాటి నుంచే స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించి జైలుకెళ్లి వారెంట్‌పై వచ్చి మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. అజ్ఞాతంలో ఉంటూ ప్రజలకు సేవలందించారు. శత్రువుల ఆహార గోదాములపై దాడులుచేసి పేద ప్రజల ఆకలిని తీర్చారు. తనతో ఉద్యమంలో భాగస్వాములైన కేశవులు, రాజేశ్వరరావు ప్రోత్సాహం ఎంతో విలువైనదని వివరించారు రమణయ్య.

"దేశంలో యువత సంఖ్య చాలా ఎక్కువ.. వీరు దేశభక్తిని పెంపొందించుకుని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి. దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి" అని చెబుతున్నారు.

జాతీయతను కాపాడుతున్నారు




సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు రఘునాథరావు. అమెరికాలో ఉండగానే జిల్లాలోని ఏకలవ్య ఫౌండేషన్‌కు ఆర్థికంగా చేయూతనందించారు. అమెరికాలో ఉన్న 15 ఏళ్లలో అనేక స్వచ్ఛంద సంస్థలకు అండగా నిలిచి దేశంపై మమకారాన్ని చాటారు. గతంలో గుజరాత్‌లో ఏర్పడిన భూకంపానికి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు తనవంతు సహకారం అందించారు. మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి అప్పటి ముఖ్యమంత్రి, నేటి ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లాలో 2010లో 'యూత్ ఫర్ సేవ' స్వచ్ఛంద సంస్థను స్థాపించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆసరాగా నిలిచారు. వారిలో ఉన్న మేధాశక్తిని పెంచేందుకు కృషి చేస్తున్నారు. 'చిగురు' అనే సంస్థతో వ్యక్తిత్వ వికాస తరగతులు ఏర్పాటుచేసి విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని పెంపొందిస్తున్నారు. దేశానికి యువతే కీలకమని వారిలో నైపుణ్యాన్ని పెంచేలా ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రఘునాథరావు వివరించారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల వందమంది యువతీయువకులను 'న్యూస్‌టుడే' పలకరించింది. దేశ స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు అందడంపై నిర్వహించిన సర్వేలో వీరు ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి..

1) ఈసారి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటారా?
- తప్పకుండా పాల్గొంటాం.. 90 శాతం
- వీలుంటే పాల్గొంటాం.. 10 శాతం

2) స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందుతున్నాయా?
- అందుతున్నాయి.. 75 శాతం
- పూర్తిగా లేదు... 25 శాతం

3) నవ భారత నిర్మాణంలో యువత పాత్ర ఎలా ఉండాలి ?
- రాజకీయాల్లో యువత పాత్ర పెరగాలి ... 45
- పథకాలు ప్రజలకందేలా గ్రామాల్లో ప్రజలను చైతన్యులను చేయాలి.. 35
- స్వయం ఉపాధితో పాటు అట్టడుగు వర్గాల సేవకు పూనుకోవాలి.. 20



చరిత్ర అద్భుతం.. పరిశోధనలు సున్నితం

● ఆసక్తి రేకెత్తిస్తున్న పురావస్తు తవ్వకాలు

● కర్ణమామిడిలో అత్యంత జాగరూకతతో అడుగులు

లక్సెట్టిపేట, మంచిర్యాల గ్రామీణం న్యూస్‌టుడే

పురావస్తు తవ్వకాలు... ఈ మాట వినగానే చరిత్ర పుస్తకాల్లోని హరప్పా, మొహెంజో-దారో, సింధూ నాగరికత పరిశోధనల కోసం చేపట్టిన తవ్వకాలు, వాటి విశేషాలు గుర్తుకువస్తాయి. ప్రపంచంలోని ఏదో ప్రాంతంలో వెలుగు చూసిన చారిత్రక అంశాల గురించి పుస్తకాల్లో చదవడమే తప్ప ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరకదు. పురాతత్వ పరిశోధనల కోసం చేపట్టే తవ్వకాల్లో పెద్ద పెద్ద పనిముట్లు, పొక్లెయినర్ల లాంటి భారీ వాహనాలు ఉపయోగించి తవ్వకాలు చేపడతారని ఊహించుకుంటే పొరపాటే. కాలగర్భంలో కలిసిపోయి వేలాది సంవత్సరాలుగా భూమి పొరల్లో నిక్షిప్తమైన వస్తువులు, చారిత్రక ఆధారాలను వెలికితీసి బాహ్య ప్రపంచానికి అందించేందుకు చేసే పరిశోధనలు ఎంత సున్నితంగా చేపడతారో గమనిస్తే ఆశ్చర్యం వేయకమానదు. అవసరమైతే తప్ప కనీసం పలుగు, పారను సైతం ఉపయోగించరు. హాజీపూర్ మండలం కర్ణమామిడిలో శాతవాహనుల చారిత్రక విషయాలను వెలుగులోకి తెచ్చేందుకు పురావస్తు శాఖ చేపట్టిన పరిశోధనల నేపథ్యంలో తవ్వకాలు నిర్వహించే తీరు, వాడే పరికరాలు, ఆసక్తిని కలిగించే వస్తువుల గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..



ఇనుప చువ్వలు





తవ్వకాల సందర్భంగా సున్నితమైన సూక్ష్మ వస్తువులు, అప్పటి పాలకులు, ప్రజలు ధరించే ఆభరణాలు, రంగురాళ్లు, పూసలు, గాజులు, రాజుల పాలనను చిహ్నాలైన నాణాలు, సమాధులు, శాసనాలు, కొన్ని సందర్భాల్లో అంతకాలం రహస్యంగా అంతుచిక్కకుండా మిగిలిన చరిత్రను మలుపుతిప్పే ఎన్నో అంశాలు బయటపడుతాయి. వాటిని సున్నితంగా ఒడిసినట్టుకోవాలి. అలాంటి వస్తువులు చెక్కుచెదరకుండా ఉండేందుకు తవ్వకాలను చాలా వరకు గునపం, పార లాంటి వస్తువులతో కాకుండా వివిధ పరిమాణాల్లో ఉండే చిన్న ఇనుప చువ్వలను వాడుతారు.

బ్రష్‌లు-చీపుర్లు







తవ్వకాల్లో బయటపడే వస్తువులు, బీడ్స్, నిర్మాణాలపై ఉన్న మట్టిని తొలగించేందుకు వివిధ రకాల బ్రష్‌లు ఉపయోగిస్తారు. వాటిలో నార బ్రష్‌లు, సున్నితమైన బ్రష్‌లు, కఠినమైన ఇనుప తీగల బ్రష్‌లు వాడతారు. సమాధులు, శాసనాలపై పేరుకు పోయిన మట్టిని తొలగించేందుకు వీటిని వాడుతారు. మరో వైపు కట్టడాలపై పేరుకు పోయిన మట్టి, ఇతర పదార్థాలను తొలగించేందుకు చీపుర్లను ఉపయోగిస్తారు.

కర్ర కొలబద్దలు



బీడ్స్, నిర్మాణాల పరిమాణాలు, కట్టడాల కొలతలు, కళాకృతులను కొలిచేందుకు వివిధ రకాల కర్రతో చేసిన కొలబద్దలను వాడతారు. తవ్వకాల సందర్భంగా మట్టిపొరలను కొలిచేందుకు కూడా వీటిని వినియోగిస్తారు.

సర్జికల్ స్పిరిట్


మట్టిపొరలు గట్టిగా ఉండి వాటిలో విలువైన సమాచారం, వస్తువులు ఉన్నాయని భావించిన సందర్భంలో రాయిగా మారిన మట్టి గుల్లగా విచ్చుకునేలా చేసేందుకు వీలుగా సర్జికల్ స్పిరిట్ వాడకంలో ఉంది. వేల సంవత్సరాలు మట్టి పొరల్లో ఉండటం కారణంగా ఎండ, వానలతో పాటు రసాయన చర్యల కారణంగా గట్టిగా మారిన మట్టి దిబ్బల్లో ఉండే వస్తువులను బయటకు తీయడానికి వీలవుతుంది.

దిక్సూచి



తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రదేశం దిక్కులు, కోణాలు, అక్షాంశాలు, రేఖాంశాలు తదితర అంశాలు తెలుసుకునేందుకు వీలుగా దిక్సూచి ఉపయోగిస్తారు. దీని ద్వారా అప్పటి ప్రజలు, పాలకుల నమ్మకాలు, నిర్మాణ శైలి, వాస్తు తదితర అంశాలను గుర్తించేందుకు వీలు కలుగుతుంది.

బూతద్దం



సూక్ష్మ వస్తువులను గుర్తించడానికి, ముఖ్యంగా శాసనాలు, నాణాలపై ఉన్న లిపిని, చిహ్నాలను గుర్తించేందుకు బూతద్దం వాడుతారు.

జిప్‌లాక్ కవర్లు- ప్లాస్టిక్ సీసాలు



తవ్వకాల్లో సేకరించిన చిన్న చిన్న పరిమాణంలో ఉండే వస్తువులు, నాణాలు, పూసలు, తాళపత్రాలు, ఎముకలు తదితరాలను జిప్ లాక్ కవర్లు, కొంత పెద్ద సైజులో ఉండే వస్తువులను ప్లాస్టిక్ సీసాలు, డబ్బాల్లో భద్రపరుస్తారు. తర్వాత దశలో వాటిని పురావస్తు శాఖ కార్యాలయానికి తరలించి పదిలపరుస్తారు. వాటిపై పరిశోధనలు చేస్తారు.

నిచ్చెన- కెమెరా



పరిశోధనల సందర్భంగా వెలుగు చూసిన కట్టడాలు, నిర్మాణ ఆకృతులు, తదితర అంశాలను తర్వాత తరాలకు తెలియపరిచేందుకు ఫొటో రూపంలో భద్రపరిచాల్సి ఉంటుంది. ఉపరితల చాయాచిత్రాలను తీసేందుకు వీలుగా నిచ్చెనలు, తవ్వకాల్లో బయటపడిన వస్తువులు, ఇతర ఆధారాలను బంధించి బయటిప్రపంచానికి తెలియచెప్పేందుకు వీలుగా కెమెరాలను ఉపయోగిస్తారు.

కర్రతో చేసిన పెగ్గులు



పురావస్తు పరిశోధనల సందర్భంగా తవ్వకాలు చేపట్టే ప్రాంతాన్ని గుర్తించిన వెంటనే అధికారులు కర్రతో తయారు చేసిన కొయ్య(పెగ్గు)లను ఎంత మేర తవ్వాలో ముందుగా నిర్ణయించిన ఆ ప్రదేశంలో భూమిలో పాతుతారు. పెగ్గులకు దారం చుట్టి వాటి ఆధారంగా నిర్ణీత ప్రదేశంలో తవ్వకాలు చేపడతారు.

చరిత్రకు ఆధారాలే ముఖ్యం



ఎర్రంరాజు భానుమూర్తి, ప్రాచీన కట్టడాల ముఖ్య సంరక్షకుడు

వేల సంవత్సరాల చరిత్రపై పరిశోధనలు చేయడానికి ఆధారాలు ఎంతో ముఖ్యం. తవ్వకాల సందర్భంగా ఏ చిన్న ఆధారం దొరికినా వాటిని భద్రపర్చాల్సి ఉంటుంది. ప్రతి చిన్న వస్తువు అలనాటి చరిత్రకు ప్రతిబింబంగా నిలిచే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో తవ్వకాల్లో వెలుగు చూసిన అంశాలు చరిత్ర గతిని మలుపు తిప్పుతాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే సున్నిత అంశాలు మరుగున పడే ప్రమాదం ఉంది. అప్పటికే శిథిలమైతే తప్ప ఎట్టిపరిస్థితుల్లోనూ తవ్వకాల సందర్భంగా బయటపడే వస్తువుల స్వరూపం, స్వభావం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అధర్మంపై విజయమే శ్రీకృష్ణజన్మాష్టమి

* మంత్రి జోగు రామన్న


ఉట్టికొడుతున్న చిన్నారులు, చిత్రంలో మంత్రి జోగురామన్న

శాంతినగర్, న్యూస్‌టుడే: అధర్మాన్ని అంతంమొందించేందుకే శ్రీకృష్ణుడి అవతరించాడని ఆ భగవత్ స్వరూపుని జీవన వృత్తాంతాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకొని ధర్మమార్గంలో పయనించాలని మంత్రి జోగురామన్న సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని పురస్కరించుకొని సోమవారం యాదవసంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పీఆర్‌టీయూ సంఘ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. శ్రీకృష్ణుడు అవతార పురుషుడని అధర్మాన్ని అనుసరిస్తున్న కౌరవులను అంతమొందించేందుకు ధర్మ పాలకులైన పాండవుల పక్షాన నిలిచి వారికి మార్గనిర్దేశం చేస్తూ కౌరవులను అంతమొందించారని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి మార్గాన్ని అనుసరించినపుడే ప్రజలు సన్మార్గంలో నడుస్తూ ప్రగతిపథంలో పయనించగలుగుతారన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో బీసీ కులంలో పుట్టి పేదలకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బీసీలు కోరుకున్న విధంగానే జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ మొదటి సమావేశాల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంతో చర్చించారన్నారు. బీసీలకు ప్రస్తుతం అమలవుతోన్న 27శాతం రిజర్వేషన్లను పెంచేందుకు బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం బీసీల కోసం రూ.1250 కోట్లు కేటాయిస్తే, తెలంగాణ ప్రభుత్వం రూ.570 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. యాదవులతో పాటు ఇతర బీసీ కులాలను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక నిధులను కేటాయించి వారికి ఆర్థికచేయూతను అందిస్తోందన్నారు. తాంసి మండలానికి చెందిన యాదవ కులస్థుడు సినిమా పరిశ్రమలో రాణించడం అభినందనీయమన్నారు. యాదవ భవన నిర్మాణానికి ఇంకా అవసరమైన రూ.5లక్షల నిధులను అందజేస్తానన్నారు. యాదవుల కోరిక మేరకు అనుకుంట గ్రామంలోని ఐదు ఎకరాల స్థలంలో గొర్రెలు మార్కెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. యాదవ కులానికి చెందిన సినీ నిర్మాత రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా ఐక్యంగా ఉండి ప్రగతిపథంలో పయనించాలని సూచించారు. యాదవ భవన నిర్మాణానికి తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం యాదవసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘువీర్‌యాదవ్, హన్మాండ్లు యాదవ్‌లు మాట్లాడుతూ మంత్రి సహాయ సహకారాలతో యాదవసంఘ భవనం ఏర్పాటు చేసుకున్నామన్నారు. యాదవ సమస్యలను చర్చించేందుకు మంచి కేంద్రంగా పనిచేస్తోందన్నారు.


సభలో ప్రసంగిస్తున్న మంత్రి జోగురామన్న

ఉట్టి పగులగొట్టిన మంత్రి జోగురామన్న

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి జోగు రామన్న ఉట్టి పగులగొట్టారు. శ్రీకృష్ణుడు, గొల్లభామల వేషధారణలో ఉన్న చిన్నారుల ఆనందోత్సాహాల సమక్షంలో ఉట్టి పగులగొట్టారు. అనంతరం జిల్లాకేంద్రానికి చెందిన ఏకవీర శిష్య బృందం శ్రీకృష్ణుని గీతాలపై చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో రాష్ట్ర డెయిరీ ఛైర్మన్ లోకభూమారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, ఐసీడీఎస్ జిల్లా నిర్వాహకురాలు కస్తూలప్రేమల, గ్రంథాలయ ఛైర్మన్ రౌత్‌మనోహర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేనిమనీష, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఆరెరాజన్న, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దారట్లజీవన్, విశ్రాంత సహాయ ఆచార్యుడు సల్ల విజయ్ బాబు, తెరాస నాయకులు అడ్డిభోజారెడ్డి, బండారిసతీష్, కళాల శ్రీనివాస్, యాదవ సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్రా నవీన్‌యాదవ్, కావటి రమేష్‌యాదవ్, యూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్‌యాదవ్, రవికాంత్‌యాదవ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లయ్య యాదవ్, రమేష్‌యాదవ్, ఉద్యోగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేందర్‌యాదవ్, శరత్‌యాదవ్, నారాయణ యాదవ్, యాదవసంఘ నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న చెంత.. భక్తజన సందడి


నంది, శివపార్వతులను పూజిస్తున్న భక్తజనం

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ మల్లికార్జున స్వామి దర్శనానికి శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు బారులు తీరారు. ఆలయ చెరువులో స్నానమాచరించి మల్లన్నతో పాటు అల్లుబండ, నవగ్రహ పూజ నిర్వహించారు. ఇక్కడి అష్టలక్ష్మీలు, మహిషాసురమర్ధిని, శ్రీవేంకటేశ్వరుడు, ఆంజనేయస్వామి, నందీశ్వరుడు, లింగం, ఏడుతలల నాగదేవత, సప్తరుషులు, కార్తికేయుడు, వీరభద్రుడు, గణపతి విగ్రహాలను దర్శించుకున్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి భక్తజనం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షంలోనూ స్వామి వారి దర్శనానికి వచ్చి నైవేద్యం సమర్పించుకున్నారు. ఇక్కడ అనుకున్నది సిద్ధిస్తోందని భక్తుల విశ్వాసం కావడంతో ఏటా శ్రావణ మాసంలోని శని, సోమవారాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి మల్లన్నను భక్తి శ్రద్ధలతో కొలుస్తుంటారు.

కదిలికి పాదయాత్ర

నిర్మల్, న్యూస్‌టుడే: శ్రావణ మాసం పురస్కరించుకుని సాయిదీక్షా సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వైఎస్సార్ మున్సిపల్ ఫంక్షన్‌హాల్ నుంచి కదిలి పాపహరేశ్వర ఆలయం వరకు పాదయాత్ర చేశారు. ఓం నమఃశివాయ నామస్మరణతో పాదయాత్ర చేశారు. ఇందులో సబ్ రిజిస్ట్రార్ జ్యోతి, భాజపా నేత రావుల రాంనాథ్, నందిగుండం దుర్గామాత ఆలయ వ్యవస్థాపకుడు కొండాజీ వెంకటాచారి, సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, సభ్యులు గంగం దేవిదాస్, నందు, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా వచ్చిన భక్తులకు ఘన స్వాగతం


నిర్మల్ నుంచి కదిలికి పాదయాత్రగా వస్తున్న భక్తజనం

దిలావర్‌పూర్: సాయిదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మల్ నుంచి కదిలి వరకు సోమవారం ఉదయం ప్రారంభమైన భక్తుల పాదయాత్ర మధ్యాహ్నం 3 గంటల వరకు చేరుకుంది. నిర్మల్ నుంచి కదిలి వరకు దాదాపు 22 కిలోమీటర్ల మేర కాలినడకన పాదయాత్రగా వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అధ్యర్యంలో అధ్యక్షుడు సంభాజీపటేల్, ధర్మకర్తలు తదితరులు ఘన స్వాగతం పలికారు. నిర్మల్-భైంసా ప్రధాన రహదారిపై నిర్మల్, దిలావర్‌పూర్ మండలంలోని మంజులాపూర్, చిట్యాల్, సిర్గాపూర్, కొత్తలోలం, దిలావర్‌పూర్, మాడేగాం, కదిలి గ్రామాల మీదుగా భక్తుల పాదయాత్ర కొనసాగింది. దారిపొడువునా ఆయా గ్రామాల్లో పాదయాత్ర భక్తులకు గ్రామస్థులు మంగళహారతులతో ఎదురెళ్లి స్వాగతం పలికారు. పాదయాత్రగా వచ్చిన దాదాపు వంద మంది భక్తులకు ఆలయంలో ప్రత్యేక దర్శనంకు అవకాశం కల్పించారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో కొలువైన మహాశివలింగానికి, మాతన్నపూర్ణేశ్వరీదేవికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అక్కడే భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సాయిదీక్ష సేవా సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి, నందిగుండం దుర్గామాత ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు నాగాచారి, భైంసా సబ్‌రిజిష్టర్ జ్యోతి, భక్తులు, రవి, నవీన్, ముత్యం, లక్ష్మపతి కిషన్, సాయి భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

బీడీ పరిశ్రమకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలి

☛ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ


హాజరైన బీడీ కార్మికులు

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: కేంద్రం బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీతో బీడీ కార్మికుల జీవితాలు గాడితప్పుతున్నాయని, వెంటనే జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమకు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ మున్సిపల్ ఫంక్షన్ హాలులో తెలంగాణ ప్రగతిశీల బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా సదస్సును సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమను నమ్ముకొని దాదాపు కోటిన్నర మంది కార్మికులు జీవనం గడుపుతున్నారని, అందులో తెలంగాణ వ్యాప్తంగా ఏడు లక్షల మంది ఉన్నారన్నారు. అందులో దళిత, గిరిజన, ఆదివాసీ, బడుగు, బలహీనవర్గాల వారే అధికంగా ఉన్నారన్నారు. ఇంతపెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్న బీడీ పరిశ్రమను కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. అయితే ఇప్పటికే సరైన పనులు లేక కార్మికులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారని, దీనికి తోడు తంబాకుపై 5 శాతం, తునికాకుపై 18 శాతం, బీడీపై 28 శాతం మొత్తం 51 శాతం జీఎస్టీ విధించడంతో పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీడీలు వినియోగించేవారు అత్యధికంగా పేదవారే ఉంటారని, అయితే బీడీ కట్టల ధరలు పెరగడంతో వారు కొనుగోలు చేయలేక, కార్మికులకు పనులు లేక నేడు నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయింపు ఇవ్వాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.రాజన్న, బక్కన్న, రామలక్ష్మణ్, గంగన్న, ఎండీ గఫూర్, ఎస్ఎన్ రెడ్డి, శ్రీనివాసచారి, పోశెట్టి, దాదేమియా, రాజేశ్వర్, కె.లక్ష్మి, భీమక్క, అమ్మాయి, భూమేశ్, కాశీనాథ్, జనార్దన్, బీడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వరుణదేవా! కరుణించవా

భైంసాలో దేవతలకు గోదావరి జలాభిషేకం

భైంసా, న్యూస్‌టుడే: వరుణదేవుడిని ప్రార్థిస్తూ భైంసా కిసాన్‌గల్లీ, గణేశ్‌నగర్ రైతులు పట్టణ దేవతలకు గోదావరి జలాభిషేకం చేశారు. కొన్ని రోజులుగా వర్షాలు కురవక పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు సోమవారం బాసర తరలివెళ్లి బిందెలతో గోదావరి నదీ జలాలను తీసుకువచ్చి పట్టణంలో భజన సంకీర్తనలతో పాదయాత్ర నిర్వహించి సిద్ధార్థనగర్ మహాదేవుడి చెరువుకట్ట ఒడ్డున ఓంకారేశ్వరాలయంలో మహాదేవుడికి జలాభిషేకం చేశారు. తదనంతరం పట్టణంలోని రాజరాజేశ్వరాలయం, మైసమ్మ, మహాలక్ష్మి, హనుమాన్ మందిరాలకు వెళ్లి జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముథోల్ శాసనసభ్యుడు జి.విఠల్‌రెడ్డి, పురపాలక మాజీ అధ్యక్షుడు బి.గంగాధర్, అనసూయపవార్‌ట్రస్ట్ ఛైర్మన్ రామారావుపటేల్, వివిధ పక్షాల నాయకులు, రైతులు పాల్గొని హరహర మహాదేవా, వరుణదేవా కరుణించవా అంటూ ఆలయాల్లో పూజలు నిర్వహించి వేడుకున్నారు.



జలాభిషేక యాత్రలో హరహర మహాదేవా అంటూ నినదిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి; భజన సంకీర్తనలతో కొనసాగిన జలాభిషేక పాదయాత్ర

ప్రజలకు అందుబాటులోనే భవనాలు నిర్మించాలి

భీమన్నగుట్ట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే 18న జిల్లా బంద్ ● భాజపా నాయకులు


రిలేదీక్షలు చేపడుతున్న నాయకులు

నిర్మల్ అర్బన్: ప్రజలకు అందుబాటులోనే సమీకృత కార్యాలయ భవనాలను నిర్మించాలని, ఒకవేళ భీమన్నగుట్టపై నిర్మించాలని చూస్తే ఆందోళనను తీవ్రతరం చేస్తామని భాజపా నాయకులు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఈ నెల 18న నిర్వహించబోయే జిల్లా బంద్ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం కేంద్ర విత్తనాభివృద్ధి సంస్థ సభ్యుడు అయ్యన్నగారి భూమయ్య, భాజపా గోదావరి, కృష్ణా జలాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్‌లు మాట్లాడారు. సమీకృత కార్యాలయ భవన నిర్మాణాల కోసం పట్టణంలో ప్రస్తుతం ఉన్న కార్యాలయాల ఆవరణలో దాదాపు 70 ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలం ఉందన్నారు. అయితే తమ స్వప్రయోజనాల కోసం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పట్టణానికి దూరంగా ఉన్నటువంటి భీమన్నగుట్టపై నిర్మించాలని చూడడం సరైంది కాదన్నారు. అక్కడ ఉన్న తమ భూములకు ధరలు రావడం కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని ఆరోపించారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 19 మండలాలకు అనువుగా ఉన్నటువంటి పట్టణంలోని ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలోనే భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. భీమన్నగుట్టపై నిర్మాణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భాజపా ఆధ్వర్యంలో 11 రోజులుగా రిలే దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 18లోపు నిర్ణయాన్ని తెలియజేయాలని, లేకుంటే 18న జిల్లా బంద్ చేపడతామని హెచ్చరించారు. చేపట్టబోయే ఈ బంద్‌కు పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, వ్యాపారులు, అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడిసెమ్మ రాజు, అంజుకుమార్‌రెడ్డి, అడెప్పు సుధాకర్, నాయిడి మురళీ, రాచకొండ సాగర్, రచ్చ మల్లేశ్, రాజేశ్వర్‌రెడ్డి, రాజేందర్, వెంకటరమణ, రాము, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలో భాజపా నాయకులు మధుకర్, కందుల రవి, ఎలాల ముత్యంరెడ్డి, పోలకుంట్ల రాజ్‌కుమార్, అబిలు కూర్చున్నారు.





ఆదిలాబాద్‌లో ముద్దులొలికే చిన్ని కృష్ణులు



గోపిక వేషధారణలో..

గోపాల.. గోపాల!

● ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం కృష్ణాష్టమి పండగను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారులు కృష్ణా, గోపికల వేషధారణలో వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ముకుందా.. ముకుందా.., గోపాల.. గోపాల.. గేయాలపై నృత్యాలు చేశారు. పలు పాఠశాలల్లో చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఉత్సాహాన్ని నింపాయి. ముద్దులొలికే చిన్ని కృష్ణులు చేతిలో పిల్లనగ్రోవి పట్టుకొని అందరిని అబ్బురపర్చారు.



కుంటాల మండలం తురాటిలో ఉట్టికొడుతున్న యువకులు



ఆదిలాబాద్‌లో శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న బాలుడితో ఉట్టికొట్టిస్తున్న మంత్రి జోగు రామన్న




నిర్మల్‌లో చిన్ని కృష్ణుని వేషధారణలో చిన్నారులు



శ్రీకృష్ణుడి వేషధారణలతో ఉన్న శ్రీసాయి మాతృమందిర్ చిన్నారులతో మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, పుర అధ్యక్షురాలు వసుంధర తదితరులు



ఆలయంలో వెన్న చిలుకుతున్న భక్తులు



ఆదిలాబాద్ పాత హౌసింగ్‌బోర్డు రామాలయంలో ఉట్టి కొడుతున్న బాల కృష్ణులు



కాగజ్‌నగర్‌లో భక్తిగీతాలతో మార్వాడి మహిళలు



భైంసాలో ఉట్టిపగులగొడుతున్న చిన్నారులు, వేడుకల్లో పాల్గొన్న భైంసా న్యాయమూర్తి సీహెచ్ పంచాక్షరి, పాఠశాల ప్రబంధకారిణి



ఫైరింగ్‌లో శిక్షణపై కెడెట్లకు అవగాహన కల్పిస్తున్న గ్రూప్ కమాండర్ డీకే.గుప్తా

ఎన్‌సీసీ శిబిరాన్ని సందర్శించిన గ్రూప్ కమాండర్

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మావల గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేటు పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని సోమవారం తెలంగాణ 32 బెటాలియన్ గ్రూప్ కమాండర్ కల్నల్ డీకే.గుప్తా సందర్శించారు. మొదట శిక్షణ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఫైరింగ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు, థల్ సైనిక్ కెడెట్లకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ... ఫైరింగ్‌లో లక్ష్యంతో పాటు గురి తప్పకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడంలో ఎన్‌సీసీ ముఖ్యభూమికను పోషిస్తుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని దిల్లీలో జరిగే టీఎస్‌సీలో ప్రతిభ కనబర్చాలని, అందుకు అవసరమైన దృఢ సంకల్పాన్ని పెంపొదించుకోవాలని సూచించారు. ఎన్‌సీసీ ద్వారా దేశానికి సేవ చేసే అదృష్టంతో పాటు ఉన్నత చదువులు, ఉద్యోగల్లో కోటా పొందే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో శిబిరం కమాండింగ్ అధికారి కల్నల్ సనాల్‌కుమార్, పరిపాలనాధికారి కల్నల్ ఉమాశంకర్, కెప్టెన్ అశోక్, జగరామ్, ఎన్‌సీసీ శ్రీనివాస్, స్వరూపరాణి, రాజనందం, రాజేశ్వర్, నరేందర్, సుబేదార్ మేజర్ కేసర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

'కదిలి'వచ్చిన భక్తజనం..!

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: దేశంలోనే రెండో పశ్చిమ ముఖద్వారంగా కల్గిన కదిలి మాతన్నపూర్ణ పాపహరేశ్వర శివాలయం శ్రావణ సోమవారం భక్తజనంతో కిటకిటలాడింది. వేకువజామునే ఆలయ ప్రధాన అర్చకులు పంచాక్షరి ఆధ్వర్యంలో అర్చకులు శంకర్, సిద్ధూ తదితరులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి స్వామివారిని భక్తుల దర్శనం కోసం అలంకరించారు. ఉదయం నుంచే ప్రారంభమైన భక్తుల తాకిడి సాయంత్రం వరకు కొనసాగింది. స్వామివారి దర్శనం కోసం సుమారు ఆరు గంటల సమయం పట్టింది. ఆలయంలో ఏకతాళ భజనలు, అభిషేకాలు,ప్రత్యేక పూజలతో ఆలయ పరిసరాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. కదిలి, కుస్లి, మాడేగాం, టెంబుర్ని, నర్సాపూర్(జి), దిలావర్‌పూర్ గ్రామాలకు చెందిన భక్తులు 50 మంది వరకు ఆలయంలో స్వచ్ఛందంగా వలంటీరు సేవలు చేసి భక్తుల రద్దీని నియంత్రించేందుకు సహకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సంభాజిపటేల్, ఈవో నారాయణ, ఇన్స్‌పెక్టర్ రవికిషన్, స్థానిక ఎస్సై అసీఫ్, ఆలయ ధర్మకర్తలు పలువురు భక్తులకు విశేష సేవలందించారు. భక్తుల రద్దీతో పది గంటలకే ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. వెంటనే పరిస్థితిని గమనించిన ఆలయ కమిటీ సభ్యులు విషయాన్ని దిలావర్‌పూర్, నర్సాపూర్(జి) ఎస్సైలు అసీఫ్, రాంనర్సింహారెడ్డిల దృష్టికి తీసుకెళ్లడంతో సకాలంలో స్పందించి వాహనాల రద్దీని నియంత్రించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించారు.



పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

శ్రావణమాసం సందడి

★ కిటకిటలాడిన ఆలయాలు

ఏసీసీ, న్యూస్‌టుడే: శ్రావణ మాసం సందడి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో కొనసాగుతోంది. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం శ్రీవిశ్వనాథ ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచే సామూహిక కుంకుమార్చనలు, అర్చనలు, అభిషేకాలు జరిపించుకున్నారు. దేవాలయంలోని శ్రీవేంకటేశ్వర స్వామి, శివాలయం, కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రధాన అర్చకులు సంఘనబట్ల నరహరిశర్మ, వామన బట్ల బాలకృష్ణశర్మ, భట్టాచార్యుల మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గోకుల అష్టమిని పురస్కరించుకుని దేవాలయంలోని శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. గోమాతకు భక్తులు పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణాధికారి ఫణతుల వేణుగోపాల్, సిబ్బంది ప్రతాప్‌సింగ్, అర్చకులు శేషాచారి, శ్రీరామచంద్రమూర్తి, శ్రీకేష్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీవిశ్వనాథ దేవస్థానం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?



జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9


వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days 4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5 4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235 4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440 4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr. 4) Cannot be determined 5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320 4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980 4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540 4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50 4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4 4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali 4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008 4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali 4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer
1) If $x > y$
2) If $x \geq y$
3) If $x < y$
4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310 4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177 4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301 4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120 4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734 4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

For Bank exams study material and online tests please visit...
www.eenadupratibha.net

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!
- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!

వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరిపేట



బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం

ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET	GO

బొమ్మల్లో ఏముంది?


బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

1 

2 

3 

4 

5 

6 

7 

8 

9 


10 

11 

12 

13 

14 

15 

జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలలో! ఏమిటిది: Get up and go

నేడు నాలుగు పాఠశాలలకు 15 విద్యాట్యాబ్‌లు

మామడ, న్యూస్‌టుడే: జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 15 విద్యాట్యాబ్‌లు సమకూరుతున్నాయి. నిర్మల్ పట్టణానికి చెందిన సంఘ సేవకుడు టి.సంపత్‌కుమార్ చొరవతో కెనడాకు చెందిన డాటావైండ్ అనే సంస్థ వీటిని విరాళంగా అందిస్తోంది. మామడ మండలం వెంకటాపూర్, ఖానాపూర్ మండలం గాంధీనగర్, నిర్మల్ మండలం నీలాయిపేట, కుభీరు మండలం పార్డి(కె) పాఠశాల విద్యార్థులకు వీటిని అందిస్తున్నట్లు సంపత్‌కుమార్ తెలిపారు. ఈ ట్యాబ్‌లో విద్యార్థులకు ఉపయోగపడే అంశాలుంటాయన్నారు. ఇవి వారికి చక్కగా ఉపయోగపడుతాయన్నారు. కెనడా దౌత్య కార్యాలయంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సంపత్‌కుమార్‌కు సంస్థ ప్రతినిధులతో ఉన్న పరిచయంతో విద్యాట్యాబ్‌లు సమకూరాయి.

అద్భుతం.. కళా నైపుణ్యం

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: నిర్మల్ పట్టణంలోని బ్రహ్మపురి శాంతినికేతన్ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అద్భుతమైన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు ముఖేశ్ సహాయంతో అద్భుతాలను సోమవారం ఆవిష్కరించారు. సాబ్‌దానాలతో ఎర్రకోట, పప్పు దినుసులతో భారతదేశ పటం, జేబుకు ధరించే జెండాలు, అమర జవాన్ స్తూపాన్ని క్రేయన్ పెన్సిల్‌తో తయారు చేసి తమ కళానైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భగవతీ పద్మనాభగౌడ్ విద్యార్థుల కళానైపుణ్యాన్ని అభినందించారు.



పప్పుదినుసులతో తయారు చేసిన భారతదేశ పటం





సాబ్‌దానాలతో ఎర్రకోటను తయారు చేసిన విద్యార్థులు; పెన్సిల్ సహాయంతో అమర జవాను విగ్రహం

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వ్యేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

maa **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.

1. వర్షాకాలంలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు
2. వేరుశనగను ఆశించే చీడపీడలు - నివారణ
3. కందిలో పోషకాల యాజమాన్యం, సస్యరక్షణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు. తెలంగాణ

1. మిషన్ కాకతీయ నిధులు స్వాహా - వరద కాల్వను చెరువుగా చూపారని రైతుల ఆరోపణ
2. పందిళ్ల కింద మిరప సాగు- ఏకకాలంలో రెండు పంటలంటున్న సాగుదారులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పొద్దుతిరుగుడులో తెగుళ్ల యాజమాన్యం

పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్లు, యాజమాన్య పద్ధతులను నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు తోట శ్రీనివాసరావు వివరించారు.

నెక్రోసిస్ తెగులు: ఈ తెగులు పంటను అన్ని కాలాల్లో ఏ దశలోనైన ఆశిస్తుంది. ఇది వైరస్ వల్ల వచ్చే తెగులు, తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె దగ్గరగా ఉండే భాగం నల్లగా మారి, మాడిపోయి ఆకులు వంకరలు తిరిగి ఎండిపోతాయి. తెగులు ఆకు కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించటం వలన ఆయా భాగాలు నల్లగా మాడి ఎండిపోతాయి. మొక్క సరిగా ఎదగక గిడసబారిపోతుంది. పుష్పం సరిగా విచ్చుకోక మెలితిరుగుతుంది. పుష్పభాగం దెబ్బతిని విత్తన వృద్ధి జరుగదు. దిగుబడి తగ్గుతుంది.

యాజమాన్యం: వేసవి దుక్కులు చేయాలి. పంట చుట్టు నాలుగు సాళ్లు జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి, తొలిదశలో తామరపురుగు ఆశించకుండా నివారించవచ్చు. పొలంగట్ల మీద వయ్యారిభామ కలుపు మొక్కలను, పొలంలో తెగులు సోకిన పంట మొక్కలను పూత రాక ముందే పీకివేసి కాల్చివేయాలి. లీటరు నీటికి మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేదా 15 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 6 మి.లీ. కలిపి 15 రోజులకోసారి 3 లేదా 4 సార్లు పిచికారి చేయాలి.

ఆకుమచ్చ తెగులు: పొద్దుతిరుగుడు సాగు చేసిన 50-60 రోజుల వరకు ఈ తెగులు ఆశిస్తుంది. ముదురు గోధుమ, నల్లటి, గుండ్రని లేదా అండాకారపు మచ్చలు మొదట ఆకులపై ఏర్పడి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకు అంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు లక్షణాలు ఆకుల పైనే కాకుండ పత్రవృత్తం, కాండం, పువ్వు వెనుక ఉండే ఆకుపచ్చని భాగాలపై ముదురుగోధుమ లేదా నలుపురంగు మచ్చల వలె కన్పిస్తాయి. తెగులు సోకిన పుష్పాలు కుళ్లిపోయే అవకాశం ఉంది. అందువల్ల గింజ నాణ్యత తగ్గి మొలకశాతం తగ్గుతుంది.



యాజమాన్యం: కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడైన్+కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై తొలిదశలో వ్యాధిని గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రా. ఇప్రోడియన్+కార్బండిజమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ కలిపి 15 వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు: ఆకుల పైన అడుగుభాగాన బూడిద లాంటి పొడితో కప్పబడిన చిన్న మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు అంతా బూడిద లాంటి పొడితో కప్పబడి ఉంటుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే ఆకులు పసుపు రంగు లోకి మారి రాలిపోతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి లేదా 1 మి.లీ. డైనోక్యాప్ కలిపి పిచికారి చేయాలి.

తుప్పు తెగులు: చలికాలంలో ఈ తెగులు తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ తెగులు మొదట కింది ఆకులపై చిన్న ఇటుక వర్ణపు పొక్కులుగా ఏర్పడి క్రమేపి పైఆకులకు, పుష్పం లోని పచ్చని భాగాలకు వ్యాపిస్తుంది. తెగులు తీవ్రత ఎక్కువైనప్పుడు వ్యాధి సోకిన భాగాలు తుప్పు వర్ణంలోకి మారి ఎండిపోతాయి.

యాజమాన్యం: థైరామ్ లేదా కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మ్యాంకోజెబ్ 3 గ్రా. లేదా 2 గ్రా. జైనెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తలకుళ్లు లేదా పువ్వుకుళ్లు: ఈ తెగులు ఎక్కువగా పూతదశలో వర్షాలు పడినప్పుడు ఆశిస్తుంది. తెగులు సోకిన పువ్వు కింది భాగం నీటిలో తడిసినట్లుండి తరువాత గోదుమరంగుకు మారుతుంది. ఈ భాగంపై దూదిపింజ లాంటి శిలీంధ్రం పెరుగుతుంది. ఇది పువ్వు అంతా వ్యాపించి పువ్వు కుళ్లిపోయి గింజలు నల్లటి పొడి ముద్దగా మారతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా.+ నీటిలో కరిగే గంధకం 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

బూజుతెగులు: ఈ తెగులు సోకిన ఆకులు ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయి లేత పసుపురంగు లోకి మారుతుంది. ఈనెలు ఉబ్బి ఆకులు కిందకు ముడుచుకొని ఉంటాయి. పుష్పాలు వంధత్వంగా మారి నిటారుగా ఉంటాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి గిడసబారుతాయి.

యాజమాన్యం: మెటలాక్సిల్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై మెటలాక్సిల్ (8 శాతం) 2 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, దుగ్గొండి.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అభివృద్ధి కనిపించడం లేదా?

- ప్రతిపక్షాలకు మంత్రి జోగు రామన్న ప్రశ్న
- తెరాసలో చేరిన భాజపా నేతలు, తిర్పెల్లి కాలనీవాసులు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత 67 సంవత్సరాలు కాంగ్రెస్, భాజపా, ఇతర పార్టీలు పాలించాయని వారి హయాంలో జరగని అభివృద్ధి రాష్ట్రంలో మూడేళ్ల పాలనలో తెరాస ప్రభుత్వం చేసి చూపిస్తోందని మంత్రి జోగు రామన్న అన్నారు. ప్రతి గ్రామాలు, పట్టణాల్లో రహదారుల నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఇవి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అనవసర విమర్శలు చేస్తున్న కాంగ్రెస్, భాజపాకు కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి కాలనీకి చెందిన భాజపా నేతలు చిలక రామకృష్ణ, ప్రదీప్‌కుమార్‌లతో పాటు కాలనీ యువకులు, మహిళలు తెరాసలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు 50 వేల పోస్టులకు వివిధ నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి కోసం ఎకరానికి రూ.4వేలు అందజేస్తామని వివరించారు. ఆడ పిల్లల పెళ్లిల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. తెరాస చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యనందించాలనే ఉద్దేశ్యంతో గురుకులాలు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు నెలకొల్పామని గుర్తుచేశారు. దళితబస్తీ కింద ఇప్పటికే భూ పంపిణీ చేశామని స్వాతంత్ర్య దినోత్సవం రోజున మరో 560ఎకరాల పట్టాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. సీసీఐ పునరుద్ధరణ కోసం కృషిచేశామని కానీ భాజపా ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదని తెలిపారు. యాపల్‌గూడ వద్ద కొత్త సిమెంటు పరిశ్రమను ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. పాయల్‌ఫౌండేషన్ ద్వారా పనులు చేశామని చెప్పి ఆ తర్వాత ఎంపి నిధుల నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. అంతకుముందు రాష్ట్ర డెయిరీ సంస్థ అధ్యక్షుడు లోక భూమారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, భాజపా పార్టీల తీరును ఎండగట్టారు. సమావేశంలో పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరె రాజన్న, ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ జనగం సంగీత, తెరాస పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సాజిదొద్దిన్, కాళ్ల విఠల్, వార్డు అధ్యక్షుడు మహేందర్, నేతలు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, అడ్డి భోజారెడ్డి, జోగు ప్రేమేందర్, జనగం సంతోష్, పార్టీ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.


తెరాసలో చేరిన భాజపా నాయకుడికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జోగురామన్న


సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు


దండేపల్లి శివారులో ఏపుగా పెరిగిన జీలుగ

ముదిరిన ఎరువు..
పంట కనుమరుగు

ఇక్కడ కనిపిస్తున్నది పచ్చని పంట అనుకుంటే పొరపాటే. సాధారణంగా వరిసాగు చేసే రైతులు భూసారం పెంచుకునేందుకు దుక్కి దున్నే ముందు పచ్చిరొట్ట ఎరువైన జీలుగ, జనుము విత్తుతారు. ఇవి ఒకటి లేదా రెండు అడుగులు పెరిగేలోపు నాట్లు రాగానే అందులోనే దున్ని నాటు వేస్తారు. ఇది మంచి సేంద్రీయ ఎరువు కావడంతో భూసారం పెరిగి దిగుబడి వస్తుంది. ప్రస్తుత పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. వర్షాలు లేకపోవడం సాగు నీరందక పొలాలు ఇంకా దున్నలేదు. దీంతో అందులో వేసిన పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము నిలువెత్తు పెరిగిపోయింది. పంటను తలపించే రీతిలో ఏపుగా పెరిగి ముదిరిపోతోంది. ఈ ఎరువు మొక్కలను ఎలా దున్నాలో తెలియని పరిస్థితి నెలకొంది.. జిల్లా అంతటా వరిసాగు చేసే పొలాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది.

- న్యూస్‌టుడే, దండేపల్లి

ఆలయాల అభివృద్ధికి కృషి

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక గాంధీచౌక్‌లోని మురళీకృష్ణ ఆలయంలో, భాగ్యనగర్‌లోని రాధాకృష్ణ ఆలయంలో పూజలు చేశారు. దేవాదాయశాఖ మంత్రిగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాని, ఆలయాలను అభివృద్ధి చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు ఈయన వెంట మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, ఎఫ్ఏసీఎస్ ఛైర్మన్ రాంకిషన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆలయాల కమిటీల నిర్వాహకులు ఉన్నారు.


జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ మురళీకృష్ణ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి


చిన్నారులకు జ్ఞాపికలను అందజేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

బతుకమ్మ కుటుంబ బ్రహ్మోత్సవం

సందడి చేసిన నాలుగు తరాల సభ్యులు

ఏసీసీ, న్యూస్‌టుడే: గతేడాది బ్రహ్మోత్సవం, ఈ ఏడాది శతమానం భవతి చిత్రంలో కుటుంబాల బంధాలు, అనుబంధాలు ఎలా ఉండాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. అలాంటి సుందర దృశ్యం మంచిర్యాల జిల్లా కేంద్రంలో కనిపించింది. నాలుగు తరాలకు సంబంధించిన ఒకే కుటుంబ సభ్యుల అపూర్వ కలయిక సందడి చేసింది. జిల్లాకు చెందిన బతుకమ్మ కుటుంబానికి సంబంధించిన సుమారు 70 మంది కుటుంబ సభ్యులు ఒకేచోట కలుసుకుని వేడుక చేసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ వేడుకలో చిన్నాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. రోజంతా సందడి చేశారు. చెట్టుకొమ్మల రూపంలో చిత్రాన్నిగీసి వేలిముద్రలు వేసి గుర్తుగా ఉంచుకున్నారు. అనంతరం కుటుంబ పెద్ద 90 ఏళ్ల బతుకమ్మని ఘనంగా సత్కరించారు.


ఒకే వేదికపై నాలుగు తరాలకు సంబంధించిన కుటుంబసభ్యులు


చెట్టు కొమ్మలపై వేలిముద్రలు వేసిన కుటుంబసభ్యులు

సత్యదేవుడి ఆలయంలో భక్తుల సందడి

దండేపల్లి, న్యూస్‌టుడే: దండేపల్లి మండలం గూడెంలోని శ్రీసత్యదేవుడి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. శ్రావణమాసం చివరి సోమవారం ...సెలవు రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు కుటుంబ సమేతంగా సత్యనారాయణ వ్రతం ఆచరించారు. 125 మంది దంపతులు సత్యనారాయణ వ్రతాలు ఆచరించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. సాయంత్రం వరకు భక్తుల సందడి నెలకొంది.


సత్యనారాయణ వ్రతాలు ఆచరిస్తున్న దంపతులు


గూడెం గోదావరి తీరంలో భక్తుల స్నానాలు

